RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 64, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 06 - జూన్ - 2026 , వెల రూ.5/-







# భూసేకరణ తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణం పనులు

## నార్లాపూర్ నుంచి కర్వెన వరకు అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

- ఆరు నెలల్లో 'పాలమూరు' నీరు
- భూసేకరణ, పునరావాసానికే తొలుత నిధుల కేటాయింపు
- యుద్ధప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే..
- ప్రాజెక్టులకు నిధుల కొరత లేకుండా చూసుకుంటాం..
- మంత్రులు.. ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అధికారులతో సమన్వయం చేసుకోవాలి..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 6 నెలల్లో కర్వెన రిజర్వాయర్ వరకు నీరందించాలని చెప్పారు. దీంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను సత్వరంగా పూర్తి చేసేందుకు మిగతా 2 లో




2లో

## వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

- షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం
- కర్ణాటక నుంచి మూడు స్థానాలను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం
- షర్మిలకు టికెట్ దక్కకపోవడంతో అభిమానుల నిరాశ

## ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా క్లారిటీ!

ప్లాస్టిక్ కరెన్సీ చలామణిలోకి రాబోతోందంటూ ప్రచారం



2లో

- ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్న మాట నిజమేనన్న ఆర్బీఐ గవర్నర్
- 2014లో పార్లమెంటులో ప్లాస్టిక్ నోట్ల ప్రస్తావనత



## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

- ★ అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- ★ భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ★ ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- ★ 'ఆంధ్రా ప్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

అమరావతి: భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2 లో

# పాలమూరు-రంగారెడ్డి పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం

## బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు

- అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు
- నాపై కోపంతో ఆ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు
- బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు
- "ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి



కరివెన: బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2 లో



2లో

కబ్జాల నివారణకు

## హైడ్రా ప్రత్యేక డ్రైవ్

- 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!
- పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- రూ.30 వేల కోట్ల విలువైన ఈ భూమికి హైడ్రా రక్షణ
- చారిత్రక రాతి నిర్మాణాలను కాపాడేందుకు చర్యలు
- ఎన్జీవో ఫిర్యాదు, కోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి..

## సాగు, తాగునీరు అందిస్తాం

- నార్లాపూర్ ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలన
- ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని, వేగవంతంగా పూర్తి చేయాలి మిగతా 2 లో

## ట్రంప్ 'శాంతిదూత' అయ్యాడట.. పాక్ ప్రధాని భజన!

ట్రంప్ జోక్యం వల్లే భారత్‌తో కాల్పుల విరమణ కుదిరిందన్న పాక్ ప్రధాని



2లో

- అమెరికా అధ్యక్షుణ్ని శాంతిదూతగా అభివర్ణించిన షరీఫ్
- మూడో దేశం జోక్యం లేదని గతంలోనే కొట్టిపారేసిన భారత్
- నిధుల కోసం పాక్ డ్రామాలంటున్న నిపుణులు

# ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి

## 2.5 కోట్ల 'విత్తన బంతుల' భారీ ఉద్యమం!

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కళ్యాణ్ పిలుపు
- మూలపాడులోని బటర్ ఫ్లై పార్కులో తెల్ల పొనికి మొక్కను నాటిన పవన్
- తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



అమరావతి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, మిగతా 2 లో

# పోలవరం ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలి

## భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమే

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. ముంపు గ్రామాలకే కాకుండా పరిశ్రమలకు సైతం బ్యాక్ వాటర్ ముప్పు పొంచి ఉందని తెలిపారు. భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం, అక్కడే పీపీఏ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) సీఈఓకు ఆయన లేఖ రాశారు. 'పోలవరం ప్రాజెక్టు పూర్తయితే.. బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలంలో ఎప్పుడూ 13.15 నుంచి 17.72 మీటర్ల మేర నీరు నిలిచి ఉంటుంది. భవిష్యత్తులో ప్రాజెక్టు డిజైన్ ప్రకారం 36 నుంచి 50 లక్షల క్యూసెక్కుల వరద వస్తే.. తెలంగాణకు ఊహించని ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుంది. దాదాపు 5వేల కుటుంబాలకు ఉపాధి



కల్పిస్తున్న ఐటీసీ పేపర్ బోర్డు, హెవీ వాటర్ ప్లాంట్, దుమ్ముగూడెం జలవిద్యుత్ ప్రాజెక్టులకు ప్రమాదం పొంచి ఉంది. ముంపు వల్ల పదేపదే నష్టపోతున్న సుమారు 2,000 కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారంతోపాటు పూర్తిస్థాయి పునరావాసం కల్పించాలి' అని హరీశ్‌రావు తన లేఖలో కోరారు.

సంచలన వ్యాఖ్యలతో హెడ్‌లైన్స్‌లో రాహుల్..

## సరికొత్త రాజకీయ వ్యూహంపై చర్చ



2లో

- డొనాల్డ్ ట్రంప్ శైలితో రాజకీయ పోలిక
- ప్రధాని మోదీపై విదేశీ ప్రభావ ఆరోపణలు
- వ్యూహాత్మక ప్రచారంగా కాంగ్రెస్ సమర్థన
- ప్రతిపక్ష నేత విశ్వసనీయతపై బీజేపీ ప్రశ్నలు

స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తా..

## మంత్రి రాజీనామాపై డీకే శివకుమార్

- కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో లుకలుకలు
- అడిగిన శాఖ ఇవ్వలేదని మంత్రుల అసంతృప్తి
- మంత్రి పదవికి రాజీనామా చేసిన రామలింగారెడ్డి
- రామలింగారెడ్డి తనకు ఆప్త మిత్రుడన్న సీఎం

కర్ణాటక: మంత్రి రామలింగారెడ్డి రాజీనామాతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో రేగిన కలకలంపై ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు.



రామలింగారెడ్డి తమకు సీనియర్ నేత మాత్రమే కాదని, తనకు అత్యంత ఆప్తమిత్రుడని సీఎం పేర్కొన్నారు. శాఖల కేటాయింపుపై ఆయనకున్న అసంతృప్తి మిగతా 2 లో

### ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై ఆర్‌బీఐ గవర్నర్

# సంజయ్ మల్హోత్రా క్లారిటీ!

ఢిల్లీ: భారతదేశంలో త్వరలోనే పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లు చలామణిలోకి రాబోతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టతనిచ్చారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్న మాట వాస్తవమేనని, అయితే ఇది ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో పేపర్ కరెన్సీ వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, ప్లాస్టిక్ నోట్లను తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలపై ఆర్‌బీఐ కసరత్తు చేస్తోంది. కాగితపు నోట్ల ముద్రణకు భారీగా ఖర్చు అవ్వడం, అవి త్వరగా పాడైపోయి చలామణి నుంచి తొలగించాల్సి రావడం వంటి కారణాల వల్లే ఈ ప్రత్యామ్నాయంపై ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్లాస్టిక్ నోట్ల వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సాంకేతిక, ఆపరేషనల్ సమస్యలపై ఆర్బీఐ నిపుణులు అధ్యయనం చేస్తున్నారు. నిజానికి, ప్లాస్టిక్ నోట్ల ప్రస్తావన ఈనాటిది కాదు. 2014 ఫిబ్రవరిలోనే కేంద్ర ప్రభుత్వం దీనిపై పార్లమెంటుకు సమాచారం అందించింది. భౌగోళిక, వాతావరణ వైవిధ్యాలను పరీక్షించడానికి దేశవ్యాప్తంగా ఐదు నగరాలను (కొచ్చి, మైసూర్, జైపూర్, సిమ్లా, భువనేశ్వర్) ఎంపిక చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా రూ. 100 కోట్ల విలువైన ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టాలని భావించారు. కానీ, అప్పట్లో కొన్ని సాంకేతిక, నిర్వహణ లోపాల వల్ల ఈ ప్రాజెక్టు తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇప్పుడు ఆర్‌బీఐ మళ్లీ ఈ ఫైల్‌ను కదిలించడంతో త్వరలోనే దేశంలో ప్లాస్టిక్ నోట్లు అందుబాటులోకి వస్తాయనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

## వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా జోరుగా సాగిన ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాలో షర్మిలకు చోటు దక్కలేదు. కర్ణాటక నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలను భర్తీ చేసే క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది.

కర్ణాటక కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు వీరే:

మల్లికార్జున్ ఖర్గే: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు

పవన్ ఖేడా: ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి.

మన్సూర్ ఆలీ ఖాన్: కేంద్ర మాజీ మంత్రి రెహ్మాన్ ఖాన్ కుమారుడు.

మల్లికార్జున్ ఖర్గే ఈరోజు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కీలక నేతలు హాజరుకానున్నారు. మరోవైపు, రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌లో అడుగుపెట్టాలనుకున్న షర్మిలకు ఈసారి టికెట్ దక్కకపోవడంతో ఆమె అనుచరులు, కాంగ్రెస్ అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

## కబ్జాల నివారణకు హైడ్రా ప్రత్యేక డ్రైవ్

హైదరాబాద్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ట్రంప్ 'శాంతిదూత' అయ్యాడట.. పాక్ ప్రధాని భజన!

ఢిల్లీ: భారత సైన్యం చేతిలో చావుదెబ్బ తిన్న పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆకాశానికెత్తేస్తున్నారు. గతేడాది మే 10న భారత్‌తో జరిగిన కాల్పుల విరమణకు ట్రంప్ 'సమయానుకూల, నిర్ణయాత్మక జోక్యమే' కారణమని, ఆయన్ను తాము ఎప్పటికీ 'శాంతిదూత'గా గుర్తుపెట్టుకుంటామని షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇస్లామాబాద్‌లోని యూఎస్ ఎంబసీ వేడుకల్లో ఆయన ఈ భజన చేశారు. ఏప్రిల్‌లో పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా భారత సైన్యం 2025 మే 7న పాక్‌పై 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. భారత సైన్యం పాక్ గడ్డపైకి దూసుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ఊచకోత కోస్తుంటే.. తట్టుకోలేక పాక్ ఆర్మీ చేతులెత్తేసింది. ఆ దెబ్బకు తాళలేక పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్వయంగా భారత సైనిక అధికారులకు ఫోన్ చేసి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నారు. కానీ ఈ క్రెడిట్ మొత్తాన్ని ట్రంప్ తన ఖాతాలో వేసుకుంటున్న విషయం తెలిసిందే. మధ్యవర్తిత్వం వహించి యుద్ధాన్ని ఆపేశానని, ప్రపంచంలో ఎనిమిది యుద్ధాలను ఆపానంటూ పదే పదే ప్రస్తావిస్తున్నారు. దీనికి పాక్ ప్రధాని కూడా అవునంటూ తలాడిస్తున్నారు. వీరిద్దరికీ భారత విదేశాంగ శాఖ గతంలో గట్టిగానే చెక్ పెట్టింది. ఈ వ్యవహారంలో అసలు మూడో దేశ ప్రమేయమే లేదని, పాక్ సైన్యమే స్వయంగా కాల్పుల విరమణ కోరిందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు.

### సంచలన వ్యాఖ్యలతో హెడ్‌లైన్స్‌లో రాహుల్..

## సరికొత్త రాజకీయ వ్యూహంపై చర్చ

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల కాలంలో చేస్తున్న పదును సంచలన, వివాదాస్పద వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీశాయి. ఆయన అనుసరిస్తున్న ఈ సరికొత్త రాజకీయ శైలి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియాను ఆకర్షించే విధానాన్ని పోలి ఉందంటూ పలువురు విశ్లేషకులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. నిరంతరం సంచలన ఆరోపణలతో 'హెడ్‌లైన్స్‌లో' నిలవడం, ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేయడం ద్వారా పొలిటికల్ మైలేజ్ సాధించే ట్రంప్ మార్క్ వ్యూహాన్నే రాహుల్ కూడా ఎంచుకున్నారా అనే కోణంలో విశ్లేషణలు వస్తున్నాయి. 'న్యూస్18' నెట్ (4వ) ప్రచురించిన ఒక ప్రత్యేక విశ్లేషణాత్మక కథనంలో రాహుల్ గాంధీ ప్రచార శైలిని సుదీర్ఘంగా ప్రస్తావించింది. నిరంతరం చర్చల్లో నిలవడం, నెరేటివ్‌ను తన వైపునకు తిప్పుకోవడం, మీడియా తనను విస్మరించలేని పరిస్థితిని కల్పించడంలో రాహుల్ విజయవంతం అవుతున్నారని పేర్కొంది. ఇటీవల భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై స్పందిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయారని, భారత్ ఎవరికీ సేవకుడు కాదంటూ రాహుల్ చేసిన తీవ్ర వ్యాఖ్యలు పార్లమెంట్ లోపల, వెలుపల పెద్ద దుమారాన్ని రేపాయి. అలాగే వివిధ జాతీయ సంస్థల స్వతంత్ర, 'పేపర్ లీకేజీలు, విదేశీ విధానాలపై ఆయన చేస్తున్న ఆరోపణలు అధికార బీజేపీని తక్షణమే స్పందించేలా చేస్తున్నాయి.

ట్రంప్ శైలి - రాజకీయ వ్యూహాలు

ఈ తరహా రాజకీయ వ్యూహం గతంలో డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన సంచలన పోస్టులను, వివాదాస్పద వ్యాఖ్యలను గుర్తుచేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంట్‌లో ప్రధాని మోదీని కౌగిలించుకుని కన్నుగీటడం లేదా టీలో బిస్కెట్ ముంచడం వంటి చిన్న చిన్న హావభావాల నుండి.. తీవ్రమైన అంతర్జాతీయ ఒప్పందాల వరకు రాహుల్ సృష్టిస్తున్న హైప్ అంతా వ్యూహాత్మకంగా సాగుతోందని తెలుస్తోంది. అయితే, రాహుల్ గాంధీ ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను, జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తున్నారని, ప్రధాన స్రవంతి మీడియా విస్మరిస్తున్న అంశాలను ఆయన ప్రజల ముందుకు తెస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా సమర్థిస్తున్నాయి. మరోవైపు, ప్రతిపక్ష నేతగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న రాహుల్ గాంధీ.. ఎలాంటి ఆధారాలు లేకుండా విదేశీ గడ్డపై, పార్లమెంట్‌లో ఇష్టానుసారం తీవ్ర ఆరోపణలు చేయడం వల్ల దేశ ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని బీజేపీ తీవ్రంగా విమర్శిస్తోంది. గతంలో రాఫెల్ డీల్ విషయంలో కూడా ఆయన ఇలాగే ఆరోపణలు చేసి, చివరకు తగ్గాల్సి వచ్చిందని గుర్తుచేస్తోంది. రాహుల్ గాంధీ కానీ, కాంగ్రెస్ అధిష్ఠానం కానీ ఈ ట్రంప్ పోలికలపై నేరుగా ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ.. రాబోయే ఎన్నికల సన్నాహాల నేపథ్యంలో ఉభయ పక్షాల మధ్య మీడియా వేదికగా సాగుతున్న ఈ ప్రచార యుద్ధం రాజకీయాలను మరింత వేడెక్కిస్తోంది.

### పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి..

## సాగు, తాగునీరు అందిస్తాం

నాగర్‌కర్నూల్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సమీక్షకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ చేరుకుని పీఆర్ఎల్ఐఎస్ పంప్‌హౌస్‌ను పరిశీలించారు. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి కాలువల నిర్మాణ పనులను సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేస్తే, పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పాలమూరు-రంగారెడ్డి పనులతో

# కేసీఆర్ ఇంట్లో కనకవర్షం

మొదటి పేజి తరువాయి

రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నా. మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం.

అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు

కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్ ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారు?

### నాపై కోపంతో ఆ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు

మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు.

బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు

జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. భూసేకరణకు రూపాయి ఎక్కువైనా ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తాం. జిల్లాలో ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. తక్కువ భూసేకరణతో ఎక్కువ నీళ్లు నిల్వ చేసుకునే ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తాం. కర్ణాటకతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల కోసం అధ్యయనం చేస్తున్నాం. పనులకు అడ్డుపడకుండా ఉండాలని బీఆర్ఎస్ నేతలను కోరుతున్నా. ఆ పార్టీ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల లాంటివారు. బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు గతమే ఉంది.. భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టయినా మొదలుపెట్టి పూర్తి చేసిందా చెప్పాలి. ప్రాణహిత-చేవెళ్ల పేరు, ఊరు మార్చి దోపిడీ చేయడమే కేసీఆర్‌కు తెలుసు. ఆయన సొంతంగా మొదలుపెట్టిన ప్రాజెక్టు ఒక్కటీ రాష్ట్రంలో లేదు. కాళేశ్వరం కూలిన తర్వాత చుక్క నీళ్లు తీసుకోకుండా ఎక్కువ వరి ఉత్పత్తి చేశాం"అని రేవంత్ అన్నారు.

### జనసేన రాజ్యసభ అభ్యర్థిని

## ఖరారు చేసిన పవన్ కల్యాణ్?

అమరావతి: ఏపీలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్డీయే కూటమి సీట్ల పంపకాలు పూర్తయ్యాయి. టీడీపీ 3, జనసేన ఒక స్థానంలో పోటీ చేయబోతున్నాయి. ఈ మేరకు కూటమి పెద్దలు నిర్ణయాన్ని ప్రకటించారు. ఇక జనసేన కోటాకు దక్కిన ఆ ఒక్క రాజ్యసభ స్థానం నుంచి పార్లమెంట్‌కు వెళ్లే అభ్యర్థిని ఆ పార్టీ దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ దాదాపు ఖరారు చేశారని, ఈ సాయంత్రమే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎవరీ లింగమనేని రమేశ్?

ఈయన ఏపీలో సుపరిచితులైన బిజినెస్ మ్యాన్. ప్రసిద్ధ 'లింగమనేని ఎస్టేట్స్', 'ఎల్ఈపీఎల్ గ్రూప్' సంస్థలకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. విమానయాన రంగంలోకి కూడా ప్రవేశించి, ప్రాంతీయ విమానయాన సంస్థ 'ఎయిర్ కోస్టా'ను స్థాపించారు. గతంలో ఈయన టీడీపీ అధినేత చంద్రబాబుకి అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. అయితే, చాలా కాలంగా పవన్ ఈయన పేరును రాజ్యసభ స్థానానికి పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి సీట్ల సర్దుబాటు ముగియడం, జనసేన అభ్యర్థిగా లింగమనేని పేరు దాదాపు ఖరారు కావడంతో ఏపీ రాజ్యసభ ఎన్నికల రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది.

# ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి

మొదటి పేజి తరువాయి

అర్థవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూనే... ఇటు ఒక భావోద్వేగపూరితమైన వ్యక్తిగత స్పర్శతో ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు 'బటర్ ఫ్లై పార్క్' (సీతాకోకచిలుకల పార్క్)ను సందర్శించిన పవన్ కళ్యాణ్... అక్కడ ఎంతో అరుదైన, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన 'తెల్ల పొనికి' మొక్కను నాటారు. ప్రపంచప్రసిద్ధి చెందిన కొండపల్లి బొమ్మల తయారీకి ఈ తెల్ల పొనికి కర్రనే ఉపయోగిస్తారు. ఈ అరుదైన మొక్కను పవన్ కళ్యాణ్ తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ నాటడం విశేషం. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక బహిరంగ విజ్ఞప్తి చేశారు. "మనకు జన్మనిచ్చిన తల్లిపై ప్రేమతో, గౌరవంతో ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరిట కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి. మనమంతా కలిసికట్టుగా పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

### 2.5 కోట్ల 'విత్తన బంతుల' భారీ ఉద్యమం!

రాష్ట్రంలో అడవుల శాతాన్ని, పచ్చదనాన్ని భారీగా పెంచే లక్ష్యంతో పవన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఒక భారీ టార్గెట్‌ను నిర్దేశించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 2.5 కోట్ల విత్తన బంతులను సిద్ధం చేసి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ విత్తన బంతులను అటవీ ప్రాంతాలు, బంజరు భూములు, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో చల్లడం ద్వారా సహజసిద్ధంగా అడవుల పునరుత్పత్తి జరిగేలా ప్లాన్ చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నా, పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నా ఇలాంటి హరిత కార్యక్రమాలు అత్యంత కీలకమని పవన్ నొక్కి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ పచ్చని ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు రూ.28,000 కోట్లకు పైగా ఏపీ నుంచే సమకూరుతోంది. ప్రపంచ సీ-ఫుడ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం 5 శాతమే ఉంది. దీన్ని పెంచడానికి అపార అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే, దేశ ఎగుమతులు కూడా వృద్ధి చెందుతాయి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆక్వా రంగం సమగ్రాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను చంద్రబాబు ప్రకటించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఒక 'ఆక్వా కారిడార్' అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. "ఈ కారిడార్‌లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఒక సమగ్ర ఎకో సిస్టం ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించడమే మా లక్ష్యం. 'పాండ్ టు పోర్టు, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' అనే విధానంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. 'ఆంధ్రా రొయ్య... ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర మత్స్య శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు 15 రోజుల్లోగా అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. కాకినాడ పోర్టు ఆధునికీకరణకు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "21వ శతాబ్దం నరేంద్ర మోదీదే. సరైన సమయంలో దేశానికి దొరికిన సరైన నేత ఆయన. భవిష్యత్తులో భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి ప్రధాని మోదీ అద్భుతంగా కృషి చేస్తున్నారు. ఆయనను మరింత బలపర్చాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశానికి తాను సైకిల్‌పై వచ్చానని, సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని సూచించారు. ఆక్వా ఉత్పత్తుల్లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుందని, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

### స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తా..

## మంత్రి రాజీనామాపై డీకే శివకుమార్

మొదటి పేజి తరువాయి

ఆయనకున్న అసంతృప్తి నేపథ్యంలో, తానే స్వయంగా మాట్లాడి, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని వెల్లడించారు. అయితే కర్ణాటక సర్కారులో కేవలం రామలింగారెడ్డి ఒక్కరే కాకుండా.. డీకే శివకుమార్ శాఖల కేటాయింపులపై మరికొందరు సీనియర్ మంత్రులు కూడా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కీలకమైన హోం, ఆర్థిక, మైనింగ్ వంటి శాఖలు తమకు దక్కకపోవడంపై కనీసం నలుగురు సీనియర్ మంత్రులు డీకేఎస్‌పై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. వీరంతా త్వరలోనే ఢిల్లీ వెళ్లి అధిష్ఠానానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేగానే ఉంటానని, ఇప్పుడు బెంగళూరు అభివృద్ధి శాఖ ఇచ్చినా ఒప్పుకోనని రామలింగారెడ్డి భీష్మించుకు కూర్చోవడం డీకే శివకుమార్‌కు సవాల్‌గా మారింది. ఇక ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విభేదాలు ముదిరిపోయాయని, ముఖ్యమంత్రిని మార్చినంత మాత్రాన ఆ పార్టీ మారదని వ్యాఖ్యానించారు.

### 9న తిరుపతి, 12న అమరావతి,

## 15న విశాఖలో నిర్వహణ

అమరావతి: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పన్నెండేళ్ల పాలన, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధించిన విజయాలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని 24 థీమ్‌లతో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన ఎన్డీయే పక్షాల నేతల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సంక్షేమంపై ఈ నెల 9న తిరుపతిలో, పాలనా సంస్కరణలపై 12న అమరావతిలో, అభివృద్ధి కార్యక్రమాలపై 15న విశాఖపట్నంలో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రధాని మోదీ ప్రకటించిన పొదుపు చర్యల్ని పాటిస్తూనే ప్రచార కార్యక్రమాలు నిర్వహించేలా కార్యచరణ రూపొందిస్తున్నామని సమావేశం అనంతరం పల్లా శ్రీనివాసరావు, నాదెండ్ల మనోహర్, మాధవ్ విలేకరులకు వెల్లడించారు. వాటిలో కేంద్ర మంత్రులు, భాజపా పెద్దలు పాల్గొంటారని తెలిపారు. "కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీయే ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ, పాలనా సంస్కరణలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)పై ప్రధానంగా చర్చించాం. ఈ నెల 9 నుంచి 20వ తేదీ వరకూ రాష్ట్రస్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వరకూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాం. మూడు పార్టీల నుంచి ముఖ్య నేతలు మొదలు కార్యకర్తల వరకూ భాగస్వాములవుతారు. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేస్తాం" అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. "24 నెలల్లో చేపట్టిన 24 ప్రధాన కార్యక్రమాలు, పథకాలపై ప్రచారం నిర్వహిస్తాం. ప్రజల ఆశీస్సులు కోరతాం" అని నాదెండ్ల మనోహర్ తెలిపారు. "12 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, పేదల సంక్షేమం అనే థీమ్‌తో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని భాజపా అధిష్ఠానం నిర్ణయించింది. వాటికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసిన కార్యక్రమాల్ని జోడిస్తాం. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. పాలనా సంస్కరణలతో ప్రజల జీవితాల్లో మార్పులు వచ్చాయి. విశాఖ రైల్వేజోన్ కల నెరవేరింది. అమరావతి, పోలవరం నిర్మాణాలు సాకారమయ్యాయి. వీటన్నింటినీ కళ్లకు కట్టినట్టు వివరిస్తాం" అని మాధవ్ పేర్కొన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్న శక్తుల్ని అణగదొక్కాలని మాధవ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై తెలంగాణలో కొన్ని పార్టీల నాయకులు చేస్తున్న విమర్శల్ని విలేకరులు ప్రస్తావించగా... "భాజపా, తెదేపా, జనసేన ఉమ్మడిగా ముందుకు వెళ్లడాన్ని జీర్ణించుకోలేక కొందరు విమర్శలు చేస్తున్నారు. కొందరు విశ్లేషకులు... స్వయంప్రకటిత మేధావుల ముసుగులో చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యల్ని తిప్పికొడతాం. బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల్లో దాని శాఖలు ఏర్పాటు చేసింది. అలాంటి పార్టీ పవన్‌కల్యాణ్‌ను విమర్శించడం సరికాదు" అని మాధవ్ అన్నారు. తెదేపా, జనసేనకు రాజ్యసభ సీట్లు ఉంటే భాజపాకు ఉన్నట్టేనని ఆయన పేర్కొన్నారు.

## భూసేకరణ తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణం పనులు

హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 6 నెలల్లో కర్వెన రిజర్వాయర్ వరకు నీరందించాలని చెప్పారు. దీంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను సత్వరంగా పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టంచేశారు. ప్రధాన భూసేకరణను వేగవంతం చేయాలని, ఈ బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు. భూసేకరణ పూర్తయిన తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిలలోని మృగవాణి రిసార్ట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వేగంగా పూర్తిచేయాలని సీఎం చెప్పారు. నార్లాపూర్, ఏదుల, కరివెన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తికాగా, వీటి లింకేజీకి సంబంధించి పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. వీటికి నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. నెలవారీగా ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ నిధులతో పూర్తయ్యే పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. ఆరు నెలల్లోగా కరివెన రిజర్వాయర్ వరకు నీళ్లు అందించే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలని చెప్పారు. మరో 15 రోజుల తర్వాత ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షిస్తానన్నారు. ఎప్పటికప్పుడు ఇంజినీరింగ్ అధికారులు సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన తొలి రోజు గురువారం చకచకా సాగింది. కర్ణాటక రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి బోసురాజు, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో కలిసి పలు ప్రాజెక్టులను సందర్శించారు. కొడంగల్-- నారాయణపేట-- మక్తల్ ఎత్తిపోతలు, గుడ్డెందొడ్డి పంప్‌హౌస్ పనుల ప్రగతిపై స్వయంగా ఆరా తీశారు. కోయిల్‌సాగర్, కృష్ణా, భీమా నదులపై రోడ్ కం బరాజ్‌ల ప్రతిపాదిత స్థలం, జూరాల డ్యామ్‌ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాత్రి 10 గంటల వరకు సమీక్ష నిర్వహించిన అనంతరం సోమశిలలోని మృగవాణి రిసార్ట్‌లో రేవంత్‌రెడ్డి బస చేశారు. శుక్రవారం పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతలు, ఎంజీకేఎల్ఐలో భాగమైన పలు రిజర్వాయర్లు, పంప్‌హౌస్ పనులను పరిశీలించనున్నారు. సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ రోడ్‌లో ఉన్న మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. మక్తల్--నారాయణపేట-- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూనే నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, నీటిపారుదల రంగాన్ని మరింత బలోపేతం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పాలమూరు-- రంగారెడ్డి ప్రాజెక్టు ప్యాకేజీల వారీగా పురోగతిపై రేవంత్‌రెడ్డి ఒక్కో ప్యాకేజీలో పెండింగ్ పనులకు గత కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు నూరు శాతం పూర్తికాగా, ఏదుల రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. వట్టెం రిజర్వాయర్ కట్ట పనులు పూర్తికాగా, ప్రస్తుతం కాంక్రీట్, రివిట్‌మెంట్ పనులు కొనసాగుతున్నాయన్నారు. గడువులోగా పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల అంచనాలను త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు. గరిష్ట ప్రయోజనాల కోసం కీలకమైన కాల్వల నిర్మాణం పైనే అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించాలని సీఎం ఆదేశించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. నిధుల అవసరాలు, కాలపరిమితులతో కూడిన వాస్తవిక గడువులను సిద్ధం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారన్నారు. కోర్టు కేసుల్లో ఉన్నవి, పనులపై స్టే విధించిన వాటి విషయంలో క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.

### భారత ఏఐ ఆశలకు బిగ్ బూస్ట్..

## ఆస్ట్రేలియన్ కంపెనీ రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు

ఢిల్లీ: భారత్‌ను అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ హబ్‌గా మార్చే దిశగా చరిత్రాత్మక ముందడుగు పడింది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ డేటా సెంటర్ల సంస్థ 'ఎయిర్‌ట్రంక్' రాబోయే నాలుగేళ్లలో మనదేశంలో ఏకంగా 30 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 2.50 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా భారతదేశంలో ఐదు గిగావాట్ల సామర్థ్యం గల సరికొత్త డేటా సెంటర్లను నిర్మించనున్నారు. సిడ్నీ ప్రధాన కేంద్రంగా పనిచేసే ఎయిర్‌ట్రంక్ సంస్థకు అంతర్జాతీయ ఇన్వెస్టర్లు బ్లాక్‌స్టోన్, కెనడియన్ పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ నిధులు సమకూరుస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో 'లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రా' సంస్థను కొనుగోలు చేయడం ద్వారా ఎయిర్‌ట్రంక్ భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. మోదీ శుక్రవారం ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో సమావేశమయ్యారు. అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. దేశ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలోనే ఇది భారీ పెట్టుబడి అని కొనియాడారు. ఈ ప్రాజెక్ట్ వల్ల దేశంలో లక్షలాది ఉపాధి అవకాశాలు లభిస్తాయని, స్థానిక సప్లై చైన్ వ్యవస్థ బలోపేతం అవుతుందని, క్లౌడ్ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎయిర్‌ట్రంక్ సంస్థ ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్మిస్తోంది. తాజా రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరించనుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రేసు తీవ్రమవుతోందని, పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ చూపిస్తున్న వేగం, పారదర్శకత తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని రాబిన్ ఖుదా ప్రశంసించారు. భారత్‌లో ఇప్పటికే గూగుల్ సంస్థ విశాఖపట్నంలో తన మొదటి ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్ల (2026-2030 మధ్య) పెట్టుబడులను ప్రకటించింది. అలాగే దేశీయ దిగ్గజాలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ కూడా ఏఐ, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం సుమారు 100 బిలియన్ డాలర్లకు పైగా భారీ నిధులను కేటాయించాయి. ఈ భారీ పెట్టుబడుల ప్రవాహం భారత్‌ను ప్రపంచ డిజిటల్ అడ్డాగా మార్చబోతోంది.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా ముందుకు సాగాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల వాసి గ్రీన్ జనార్దన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాల మనుగడ కోసం మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం అత్యంత అవశ్యకమని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇప్పటివరకు 2.80 లక్షల మొక్కలను నాటినట్లు తెలిపారు. వీటితో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో 6 లక్షల సీడ్ బాల్స్ (విత్తన బంతులు), మరియు 50 వందల (5,000) పండ్ల మొక్కల విత్తనాలను అడవుల్లో, ఖాళీ ప్రదేశాలలో చల్లడం జరిగిందని వివరించారు.పర్యావరణ స్పృహ విద్యార్థులు మరియు ప్రజల్లో చిన్నతనం నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా "చెట్టు ఉంటే ప్రగతి – లేకపోతే అధోగతి" అనే సందేశాన్ని చాటిచెప్పే 9,000 పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.పర్యావరణ రక్షణ అనేది కేవలం ఒక రోజుతో ముగిసిపోయేది కాదని, నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పిలుపునిచ్చారు. పర్యావరణ రక్షణ భవిష్యత్తుకు భరోసా అని, రాబోయే రోజుల్లో భాగస్వాములందరి సహకారంతో ఈ హరిత హారాన్ని మరింత ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు

## సర్వర్" సతాయింపు.. యూరియా కోసం రైతన్నల ఆవేదన



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి :నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం లోని అన్ని గ్రామాల్లో రైతుల ఆవేదన రైతును రాజును చేస్తామని చెప్పే ప్రభుత్వాలు, క్షేత్రస్థాయిలో కనీసం ఎరువులు అందించడంలోనూ విఫలమవుతున్నాయి. ప్రస్తుత సాగు సీజన్‌లో పంటలకు అత్యంత కీలకమైన యూరియాను బుక్ చేసుకుందామని రైతులు మొబైల్ యాప్‌లను ఓపెన్ చేస్తే, "సర్వర్ డౌన్" సమస్యలతో యాప్స్ స్తంభించిపోతున్నాయి. వ్యవసాయ శాఖ యాప్‌లో యూరియా బుకింగ్ కోసం ప్రయత్నిస్తుంటే గంటల తరబడి "దీక్షీనిఖజ్యు జాప్పువంత..." అంటూ స్క్రీన్ తిరుగుతూనే ఉంది తప్ప బుకింగ్ పూర్తి కావడం లేదు తెల్లవారుజామున 7 గంటల నుంచే రైతులు పనులన్నీ పక్కన పెట్టి ఫోన్ల ముందే కూర్చుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. సకాలంలో యూరియా అందకపోతే పంట ఎదుగుదల దెబ్బతింటుందని, తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు."ఇలాంటి పరిస్థితులు ఉంటే రైతు బతికేది ఎట్లా పంట పండించేది ఎట్లా" అని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం మరియు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ విధానాలు తీసుకురావడం మంచిదే అయినా, దానికి తగ్గట్టుగా సర్వర్ సామర్థ్యాన్ని పెంచకపోతే నష్టపోయేది రైతే.వ్యవసాయ శాఖ వెంటనే స్పందించి, ఎరువుల బుకింగ్ యాప్ సర్వర్ సమస్యలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలి.సాంకేతిక లోపాల వల్ల ఏ ఒక్క రైతుకూ యూరియా అందకుండా పోకూడదు.ఆన్‌లైన్ బుకింగ్‌తో పాటు, స్థానిక సొసైటీల లేదా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా, సులువుగా ఎరువులు అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. అదేవిధంగా ఈ విద్య సంవత్సరంలో లో విద్యార్థులకు కులం ఆదాయం తదితర సర్టిఫికెట్ ల అవసరం ఉంటుంది ఆటోకోసం మీసేవ కేంద్రం లో అప్లై కొరకు వెళ్లగా అక్కడ కూడా సర్వర్ రావడం లేదు అంటున్నారు ఈ సమస్య వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు పడిగాపులు కాయవలసి వస్తుంది విద్యార్థుల మరియు ?రైతుల ఇబ్బందులను గమనించి ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సర్వల్లి తండాలో పర్యావరణ దినోత్సవం



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి:సిరికొండ మండలం సర్వల్లి తండా గ్రామ పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటడం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, సర్పంచ్ చందర్, ఉప సర్పంచ్ కల్యాణ్, కరోబర్ శ్రీనివాస్, విడిసి రాజేందర్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామ పంచాయతీలో 'ఒక్క వ్యక్తి – ఒక్క మొక్క' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రకృతిని కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం మరియు భూమిని రక్షించడం దీని ముఖ్య ఉద్దేశం.'ఒక్క వ్యక్తి – ఒక్క మొక్క' నినాదం: ఇమేజ్‌లో పేర్కొన్న ఈ నినాదం చాలా గొప్పది. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని సంరక్షిస్తే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ చైతన్యం తేవడంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వంటి స్థానిక నాయకులు చొరవ తీసుకోవడం అభినందనీయం. ఇది గ్రామస్తులలో స్ఫూర్తిని నింపుతుంది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా
## ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కల ప్రాముఖ్యత, పచ్చదనం పెంపుదల, పరిశుభ్రత, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ర్యాలీలో భాగంగా "పర్యావరణాన్ని కాపాడుదాం -- భవిష్యత్తును రక్షిద్దాం", "ప్లాస్టిక్‌కు నో చెప్పండి -- ప్రకృతికి చేయూతనివ్వండి", "ఒక్క మొక్క నాటండి -- జీవనాన్ని కాపాడండి" వంటి నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు. హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి మన జీవనాధారం అని, మనం పీల్చే గాలి, తాగే నీరు, సాగు చేసే భూమి, జీవ వైవిధ్యం అన్నీ పర్యావరణంలో భాగమని తెలిపారు. ఆరోగ్యకరమైన పర్యావరణం లేకుండా మానవ జీవనం అసాధ్యమని పేర్కొన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, ప్లాస్టిక్ కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల కారణంగా ప్రకృతి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని వివరించారు.పర్యావరణ పరిరక్షణ పెద్ద కార్యక్రమాలతో మాత్రమే కాకుండా చిన్న చిన్న అలవాట్లతో కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ఒక్క మొక్క నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని ఆదా చేయడం, చెత్తను తడి-పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి చర్యలు సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయని సూచించారు.మన నగరాలు, గ్రామాలు పరిశుభ్రంగా, హరితంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, పరిశుభ్రత, హరితాభివృద్ధి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్. అధికారులు, సిబ్బంది, గార్డెన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## చిన్నారి మోహన్ రుద్రాక్ష ను పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**– నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీ ఫోన్ చేసిన ఎమ్మెల్యే – పుణ్య పురంలో ఇందిరమ్మ ఇల్లు– అవుట్ సోర్సింగ్ ఉద్యోగానికి సిఫార్స్**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన రేణుక కు ఇద్దరు కవల పిల్లలు .అందులో ఒకరు మోహన్ రుద్రాక్ష అనే చిన్నారి ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యానికి గురై చెయ్యి తీసేయడం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కొత్తగూడెంలోని రైటర్ బస్తీ గొల్లగూడెంలో ఉంటున్న రేణుక కుమారుడు రుద్రాక్ష మోహన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కలెక్టర్ తో ఫోన్ చేసి మోహన్ రుద్రాక్ష పట్ల వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు .అదేవిధంగా చిన్నారి మోహన్ రుద్రాక్ష కు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా చిన్నారి వైద్య ఖర్చులకోసం అయ్యే మొత్తం ఖర్చులను తానే భరిస్తానని, పుణ్యపురంలో రేణుకకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ఔట్సోర్సింగ్ విభాగంలో ఆమెకు ఉద్యోగం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. చిన్నారికి ఆర్టిఫిషియల్ చెయ్యి అమర్చేందుకు కృషి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పుణ్య పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళ కృష్ణయ్య, టిడిపి నాయకులు గద్దె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరబోయిన కృష్ణయ్య, గ్రామ ఉప సర్పంచ్ బట్టు రాఘవయ్య, ఒకదాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల
## గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

## పాల్వంచలో 4.48 కిలోల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05, (నేటి శుభోదయ),కేశవాపురం సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న 4.480 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఈఎస్ కే. తిరుపతి ఆదేశాల మేరకు ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు కెటిఎమ్ డ్యూక్ బైక్‌లలో గంజాయి లభ్యమైంది. కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు, ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన నిందితుల వద్ద నుంచి 4.480 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ సుమారు రూ.4.60 లక్షలుగా అధికారులు తెలిపారు.హెడ్ కానిస్టేబుళ్లు ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుళ్లు శివకుమార్, నాగరాజు, ప్రసన్నకుమార్, ఉపేందర్ తనిఖీల్లో పాల్గొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నవారు టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523కు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## జీలుగు విత్తనాల పంపిణీ

ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో జీలుగు




విత్తనాల ను శుక్రవారం సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శెట్టిపల్లి వెంకటేశ్వరావు మాట్లాడుతూ..... భూసారాన్ని పెంచే విధంగా జీలుగు విత్తనాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. రైతులు వరి పొలాల్లో జీలుగు విత్తనాలు చల్లడం ద్వారా భూమిలో చౌడ తగ్గటం తో పాటు పంట దిగుబడి పెరుగుతుందని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారులు వద్దకు పట్టాదారు పాసుపుస్తకాలు ,ఆధార్ కార్డు తీసుకుని వచ్చి జీలుగు విత్తనా లను తీసుకెళ్లాలని సూచించారు. సొసైటీ కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,మేడ ధర్మారావు, భూక్య లాలూ , సొసైటీ కార్యాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా గానగంధర్వులు ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జయంతి వేడుకలు




వనపర్తి జిల్లా నేటి శుభోదయ:వనపర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాన గంధర్వులు పద్మశ్రీ , పద్మభూషణ్ స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి 80వ జన్మదినం సందర్భంగా వనపర్తి గాయకులు, సంగీత అభిమానులు వివిధ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం గారు సినీ పరిశ్రమలో తెలుగు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ లాంటి అనేక భాషలలో 40 వేలకు పైగా పాటలు పాడి దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ఒకప్పుడు ఘంటసాల శకం ఆ తరువాత వారి సంగీత వారసులుగా ఎస్పీ బాలసుబ్రమణ్యం తెలుగువారికి ఆదర్శప్రాయుడిగా వెలుగొందారు. ఒకప్పుడు ఘంటసాల గారు ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు గారి కంఠాలకు తగ్గట్టుగా ఆయన గాత్రం వినిపించి హౌరా అనిపించారు. ఘంటసాల గారి మరణాంతరం ఆ లోటును పూడుస్తూ ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లకే కాకుండా వారి తర్వాతి సినీ. వారసత్వంగా వెలుగొందిన సూపర్ స్టార్ కృష్ణ, రెబల్ స్టార్ కృష్ణంరాజు, నటభూషణ శోభన్ బాబు ,మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, దగ్గుబాటి వెంకటేష్ అంతేకాకుండా హాస్యనటులు అల్లూరి రామలింగయ్య లాంటి స్టార్ నటులకు వారి కంఠాల నుండి పాడినట్టుగా పాడి తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. తెలుగు రాష్ట్రాల యువ కళాకారుల కోసం ఈటీవీ వారి సౌజన్యంతో టెలివిజన్ ద్వారా పాడుతా తీయగా అనే ప్రోగ్రాం నిర్వహించి అనేక మంది చిన్నారి కళాకారులను, యువ కళాకారులను వెలికి తీసి ప్రపంచానికి చాటిన గొప్ప మనసున్న వ్యక్తి అని ఈ సందర్భంగా అన్నారు. సంగీతం అనేది మానసిక వేదనను తొలగించే దివ్య ఔషధం లాంటిదని, సర్వరోగ నివారిణి అని మనసుకు ఆనందం కలిగించే ఈ సంగీతం మనిషి ఆయుషుని కూడా పెంచుతుందని ఇలాంటి సంగీతంపై యువత దృష్టి సారించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారు అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, గాయకులు రవిశంకర్ గారు, రిటైర్డ్ టీచర్, గాయకులు సత్తార్ గారు, సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి గారు, ఉపాధ్యాయులు గిరి రాజా చారి గారు, సామాజికవేత్త గంధం నాగరాజు గారు అదేవిధంగా కార్యక్రమం నిర్వాహకులు జర్నలిస్టు డి రవిప్రసాద్ గారు, సీనియర్ గా, ప్రజా నాట్యమండలి నాయకులు నందిమల్ల రాములు గారు, హెల్త్ అసిస్టెంట్ గంధం రాజుగారు, ఉపాధ్యాయులు గాయకులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్ గారు, జూనియర్ గాయకులు నందిమల్ల సాంబయ్య గారు, గంధం రవి గారు, మల్లిపెద్ది సంజీవ్ గారు, డి సుధాకర్ గారు, బి మోహన్ బాబు గారు, డిపార్ట్మెంట్ మోహన్ గారు, బీఎస్పీ నాయకులు సూర్య గారు, డి గట్టయ్య గారు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా వారికి ఘనవి వాళ్లకి ఇచ్చారు.



## ప్రైవేటు పాఠశాలల పుస్తకాల వ్యాపారం..

**విద్యార్థులపై అదనపు భారం.నిర్ధిష్ట బుక్ స్టాల్ లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలి.స్కూల్ మరియు పుస్తక విక్రేతల మధ్య కమీషన్ వ్యవస్థ.ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం లో తల్లి తండ్రులకు భారం.పుస్తక విక్రయాలపై విద్యాశాఖ నిఘా లేకపోవడం.విద్యను వ్యాపారం చేసిన స్కూల్స్ యాజమాన్యం**



వికారాబాద్ జూన్ 5 నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లాలో మరోసారి ప్రైవేటు పాఠశాలల పుస్తకాల విక్రయాల వ్యవహారం చర్చనీయాంశంగా మారుతోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై పరోక్షంగా ఆర్థిక భారం మోపుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కొన్ని ప్రైవేటు పాఠశాలలు నిర్దిష్ట పుస్తక దుకాణాలను సూచిస్తూ అక్కడే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సాధారణంగా మార్కెట్‌లో అందుబాటులో ఉండాల్సిన పుస్తకాలు ఇతర దుకాణాల్లో కనిపించకుండా ప్రత్యేకంగా కొన్ని బుక్ స్టాల్స్‌కే పరిమితం కావడం అనుమానాలకు తావిస్తోంది. పాఠశాలల సూచనల మేరకు తల్లిదండ్రులు ఆయా దుకాణాలకే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పుస్తకాల ధరలపై పోటీ లేకపోవడంతో అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యాలు, పుస్తక విక్రేతల మధ్య కమీషన్ల వ్యవస్థ కొనసాగుతోందనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నప్పటికీ వాటిపై సమగ్ర విచారణలు జరగడం లేదని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల సంఘాలు పేర్కొంటున్నాయి. ఒక విద్యార్థి కొనుగోలు చేసే ప్రతి పాఠ్యపుస్తకం, నోట్‌బుక్‌పై అంతర్గతంగా కమీషన్ల వ్యవహారం నడుస్తోందనే ప్రచారం కొనసాగుతోంది. ఈ వ్యయభారం చివరకు విద్యార్థుల కుటుంబాలపైనే పడుతోంది.ప్రభుత్వ యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాలల పుస్తకాల విక్రయాలపై సమర్థవంతమైన నిఘా లేకపోవడం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మారుస్తోంది. ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చే ఇటువంటి విధానాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడాల్సిన విద్యా వ్యవస్థ, అదనపు ఖర్చులతో కుటుంబాలకు భారంగా మారకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు పాఠశాలల పుస్తకాల విక్రయాలపై జిల్లా విద్యాశాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## భద్రాచలం మండలంలో ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలకు దరఖాస్తులు ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05, (నేటి శుభోదయ),తెలంగాణ ప్రభుత్వము ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 2026 – 27 విద్యా సంవత్సరానికి భద్రాచలం మండలంలో ఒక ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి తోటమల్ల రమ తెలిపారు. భద్రాచలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల తాతగుడి సెంటర్ నందు ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత విద్యార్హత కలిగి ఉండాలని, ఆయా పోస్టుకు కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక మొదట హ్యాబిటేషన్, అనంతరము గ్రామపంచాయతీ, మండలము, మరియు జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తు లను 08 జూన్ 2026 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువ పత్రాలను, (విద్యా అర్హతలు, నివాస ధ్రువీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి ) మండల విద్యా వనరుల కేంద్రము, భద్రాచలం నందు సమర్పించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

: జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05, (నేటి శుభోదయ),అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి. కే. సి. ఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంజూరైన ప్రీ-ప్రైమరీ పోస్టులకు ఆహ్వానం మండల విద్యాధికారి డాక్టర్. వి.కస్నా నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మండల విద్యాధికారి మహేశ్వరం డాక్టర్ వి కస్నా నాయక్, మాట్లాడుతూ.. పలు గ్రామాలలో నర్సరీ నుండి 1వ తరగతి వరకు విద్య అందజేయడం జరుగుతుందని వాటికి కొన్ని గ్రామాలను ప్రభుత్వం ఎంచుకోవడం జరిగిందన్నారు.. ప్రెస్ నోటిఫికేషన్ మహేశ్వరం మండల పరిధిలోని క్రింది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో మంజూరైన ప్రీ-ప్రైమరీ సెక్షన్లలో ఒక ప్రీ ప్రైమరీ ఇంస్ట్రక్టర్ మరియు (ఒక ఆయా) పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనకు.. టీచర్స్ కి 8000/- జీత ఫలితం స్కూల్లో ఆయా కి 6000/- జీతభత్యం ఉంటుందని తెలియజేశారు (మంజూరైన పాఠశాలలు)1. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తుక్కుగూడ2. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రావిరాల3. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మంకాల్4. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తుమ్మలూరు(అర్హతలు) ప్రీ -ప్రైమరీ ఇంస్ట్రక్టర్ ఇంటర్మీడియట్ (10+2) లేదా సమాన అర్హత.ఎర్లీ చిల్డహుడ్ ఎడ్యుకేషన్ / ప్రైమరీ టీచింగ్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత.కనీస అర్హత 7వ తరగతి ఉత్తీర్ణత.వయోపరిమితి నోటిఫికేషన్ తేదీ నాటికి 18 నుండి 44 సంవత్సరాలు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపులు వర్తిస్తాయి.(స్థానికతకు ప్రాధాన్యత)1. అదే హాబిటేషన్ 2. అదే గ్రామ పంచాయతీ 3. అదే మండలం 4. అదే జిల్లా దరఖాస్తుల స్వీకరణ 5. దరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి లేదా మండల విద్యాధికారి కార్యాలయం, మహేశ్వరం వద్ద సమర్పించవలెను.6. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 10-06-2026 సాయంత్రం 5.00 గంటల వరకు.అపూర్ణ దరఖాస్తులు లేదా గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు.(అవసరమైన ధృవపత్రాలు)విద్యార్హతల ధృవపత్రాలుజనన తేదీ ధృవీకరణ పత్రంఆధార్ కార్డు ప్రతిలిపినివాస ధృవీకరణ పత్రంకుల ధృవీకరణ పత్రం (వర్తించినచో)పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు(డా. వి. కస్నా నాయక్)మండల విద్యాధికారిమహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా.

## శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్, షాషబుద్దీన్ ఖాన్



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్, షాహబుద్దీన్ ఖాన్ తెలంగాణలోనే ఎంతో అత్యంత మహిమగల తల్లి శ్రీశ్రీశ్రీ సురగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ప్రతి ఒక్కరి ని చల్లగా చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్టుగా తెలియజేశారు.. యొక్క కార్యక్రమంలో.. వార్డు సభ్యులు.. నయీమ్ ఖాన్ తోపాటు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## తపాలా శాఖ ఏఎస్పీ బదిలీ...!!



హనుమకొండ జిల్లా ప్రతినిది (మౌలి అర్షం )నేటి శుభోదయ( జూన్ 5); హనుమకొండ జిల్లా పరకాల లోని తపాలా శాఖ ఏ యస్ పి, పనిచేసేన అనంత రామ్ నాయక్ పరకాల సబ్ డివిజన్ నుండి మంచిర్యాల జిల్లాకు బదిలీ పై వెళ్ళారు.గత మూడు సంవత్సరాలు ప్రజలకు అందు బాటులో ఉంటూ మంచి సేవలు అందించినారు. ప్రజల వద్దకే తపాలా సేవలు, మినీ ఏటీఎం ఉపయోగం,ఉపాధి హామీ డబ్బుల పంపిణీలోనూ, చేయూత పెన్షన్ పంపిణీ లోనూ,ఆధార్ సేవలోను, ఐపిపిబి ఎకౌంట్స్, పి ఓ ఎస్ బీ అకౌంట్స్ ఓపెనింగ్ లోనూ, ప్రతి ఒక్కరికి పోస్టల్ అకౌంట్ ఉండేలా ప్రతి గ్రామాల్లో మీటింగ్,సభలు,సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబాన్ని తపాలా సేవలో భాగంగా మార్చడం అతను చేసిన గొప్ప పని అని చాలా మంది ప్రజలు కొనియాడారు.ఇన్సూరెన్స్ చేయించడం , "గ్యాగ్ "చేయించి చాలా కుటుంబాలను ఆపద జరిగినప్పుడు సహాయమందించడం జరిగింది. ప్రతి ఇంటికి చిన్న మొత్తాల ఖాతా తెరిపించి పేద ప్రజలకు పొదుపు పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఇంతకాలం పనిచేసే ఇకనుండి బదిలీపై వెళ్లడం పట్ల ఖాతాదారులు బాధను వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రపంచ స్థాయి మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిన సి నారాయణరెడ్డి.**



రంగారెడ్డి జిల్లా,జూన్ 05(నేటి శుభోదయ):తెలంగాణ రైతాంగానికి వరం కానున్న కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రపంచ స్థాయి మార్కెట్ నిర్మాణం-ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.తెలంగాణ రైతాంగ భవిష్యత్తుకు కొత్త దిశానిర్దేశం చేసే కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధిలో మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కోహెడలో శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..గతంలో నిలిచిపోయిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పునరుద్ధరించి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఔటర్ రింగ్ రోడ్డు,ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అనుసంధానం,రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కోహెడ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.239 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న ఈ మార్కెట్‌లో పండ్లు,కూరగాయలు,పూలు,మాంసం,ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు--అమ్మకాలు,ఎగుమతి--దిగుమతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఆధునిక గిడ్డంగులు,కోల్డ్ స్టోరేజీలు,లాజిస్టిక్స్ పార్కులు,ప్రాసెసింగ్ యూనిట్లు,రవాణా కేంద్రాలు వంటి ప్రపంచ స్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మూడు దశల్లో మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని,తొలి దశ పనులను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని,రైతు భరోసా,రైతు బీమా,పంటల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు విస్తృత స్థాయిలో మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కోహెడ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ,ఉద్యానవన రంగాల అభివృద్ధికి నూతన ఊపునివ్వనుందని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..కోహెడలో నిర్మించనున్న అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తెలంగాణ రైతాంగానికి, వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనుందని, సుమారు 239 ఎకరాల్లో, ఔటర్ రింగ్ రోడ్‌కు ఆనుకుని నిర్మించనున్న ఈ మార్కెట్ దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడంతో పాటు,వినియోగదారులు ఒకే చోట నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.హైదరాబాద్ నగరానికి మణిహారంగా నిలిచే ఈ మార్కెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి,మార్కెట్‌లోని ధరలు,లభ్యమయ్యే ఉత్పత్తుల వివరాలు ప్రజలు ఇంటి నుంచే తెలుసుకునే విధంగా వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.రైతు--వినియోగదారుల మధ్య ప్రత్యక్ష అనుసంధానం కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు,వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు,ప్రజాప్రతినిధులు,సభ్యులు హాజరుకానుండగా,వారి రవాణా,పార్కింగ్,తాగునీరు,భద్రత,విశ్రాంతి తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రదర్శనలు,సమాచార కేంద్రాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ సంస్థ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,రాష్ట్ర వ్యవసాయం,సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్,మార్కెటింగ్ శాఖ కమిషనర్ గోపి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా: కేఎల్ఆర్

**రేషన్ కార్డు లేకుండానే పథకం అమలుకు కసరత్తు**

**జూన్ 2న ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన తెలంగాణ సర్కార్**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:)ప్రీమియం భారం ప్రభుత్వానిదే- లబ్ధిదారులకు రూ.5లక్షలురాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తెచ్చిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.రేషన్ కార్డు లేకుండానే సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా జీవిత బీమాను అమలు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తుందన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ఈ పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేఎల్ఆర్ చెప్పారు.ఏదైనా ప్రమాదవశాత్తు కుటుంబ పెద్ద చనిపోతే రూ.5లక్షలను అందజేస్తారు.ఆర్థిక భరోసా కల్పించే ఇందిరమ్మ జీవిత బీమాకు ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు. లబ్ధిదారుడి మీద భారం లేకుండా ఈ పథకం అమలు చేస్తారు.రాష్ట్రంలో దాదాపు 1.5 కోట్ల కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ చేశారని లక్ష్మారెడ్డి కొనియాడారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99లో రోజుల కార్యచరణ విజయవంతంగా కొనసాగుతుందన్నారు.జూన్ 12 వరకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తుందని లక్ష్మారెడ్డి కిచ్చెన్నతెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

- శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:)మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మీర్ పేట్ డివిజన్ లో గల మంత్రాల చెరువు వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు తులసి ముకేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి స్వచ్ఛ భారత్ మరియు ఏక్ పెడ్ మా కే నామ్... అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మొదటగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు... అనంతరం చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని... పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ఏక్ పెడ్ మా కే నామ్" పిలుపు దేశవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడడం సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరితమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం, పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శులు నీలా రవి నాయక్, విజయలక్ష్మి రాజు, జిల్లా మీడియా కన్వీనర్ సాద మల్లా రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులపై దృష్టి పెట్టడం హర్షనీయం

: పరకాల జేఏసీ



హనుమకొండజిల్లా ప్రతినిధి (మౌళిఅర్షం) నేటి శుభోదయ( జూన్ 5); తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించడానికి రేవంత సర్కార్ కమిటీ వేయడం పట్ల నాన్ పొలిటికల్ జేఏసీ శుక్రవారం కృతజ్ఞతలు తెలియజేశారు.జేఏసీ చైర్మెన్ సిరికొండ శ్రీనివాసాచారి ఆధ్వర్యం లో స్థానిక "ఎస్ వి "కళాశాలలో జరిగింది.ఈ సమావేశంలో ఆ రోజుల్లో ఉద్యమం లో చురుకుగా పాల్గొన్న కొందరు ప్రముఖులు పాల్గొని తెలంగాణ ఉద్యమం లో సాహసోపేతంగా పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ చేపట్టబోయే అంశాల పై కులంకుశముగా చర్చించి ఈ క్రింది విషయాల పై తీర్మానాలు చేయడం జరిగింది. 1).తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమము లో పాల్గొన్న ఉద్యమ కారులను గుర్తించేందుకు ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల సభ్యులు ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించనైనది. 2. )తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ప్రకటించిన నిబంధనలను తిరిగి పరిశీలించి ఉద్యమము లో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని తీర్మానించనైనది.ఈ సమావేశంలో ఎడ్ల సుధాకర్,మెరుగు శ్రీనివాస్, రేపాల నర్సింహరాములు , బి. ప్రభాకర్ రెడ్డి, ఏ.జనార్ధనరావు,ఒంటేరు రాజమౌళి,.రాఘవరెడ్డి, బి.మొగిలయ్య,బాసాని సోమరాజు,వీణవంక రాజు,సూత్రపు శివాజీగణేష్ తదితర ఉద్యమ కారులు పాల్గొన్నారు .

## వర్షాకాలానికి ముందే జాతీయ రహదారి -65పై పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి--పటాన్‌చెరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంగారెడ్డిజాతీయ రహదారి -65పై సంగారెడ్డి నుండి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు, వాటర్ లాగింగ్ పాయింట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల తరలింపు, నీటి పైప్‌లైన్ల షిఫ్టింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని చెప్పారు. అవసరమైన చోట వాటర్ పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు.రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్, యుటిలిటీల షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు విస్తరణకు ప్రభావితమవుతున్న నివాస భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారికి ఇరువైపులా ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెద్దాపూర్ పట్నం డాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా కల్వర్టు వెంట్లను ముందుగానే శుభ్రపరిచి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారుల డీఈఈ రామకృష్ణ, ఈఈ శ్రవణ్ ప్రకాష్, జీఎం రమేష్, ఆర్‌కేసీపీఎల్ కాంట్రాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఆర్డిఓ,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ


## ప్రభుత్వ భూములను కాపాడాలి: పరకాల ఆర్డీఓ డీఎస్. వెంకన్న



హనుమకొండ జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ)(జూలై 5): ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ ని శాఖ వారు కాపాడాలని పరకాల ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించిన అనంతరం రెవిన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, గుట్టలను, పంచరాయి భూములను ఎవరైనా కబ్జాలు చేస్తే వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఆదేశించారు. రైతులకు అందుబాటులో అధికారులు ఉండి వారి భూముల సవరణను, సాదా బై నామకాని భూములను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి చుట్టుపక్కల రైతులను తో మాట్లాడి సర్వే రిపోర్టు రాసిన తర్వాతనే పట్టాలు చేయాలని ఆర్డీఓ సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ ఆదేశాలనుసారం పట్టేదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు సకాలం సర్టిఫికెట్లు అందజేసే వారికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ఐలు హరిక, పరుకొర్టిన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## గుడిసె రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గుడిసె రహిత గ్రామాలను తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో ఇందిరమ్మ గృహ ప్రవేశం శుక్రవారం కార్యక్రమంను ప్రారంభించారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల్ని పాటు ఏ గ్రామంలో కూడ ఒక్క ఇల్లు ఇవ్వకపోవటంతో ప్రజలు సొంతిల్లు లేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇల్ల ను శర వేగంగా నిర్మిస్తున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరు చేయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటి కి వెళ్లి విస్తృతంగా ప్రచారంచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, ఆనం వెంకటరెడ్డి, కొమ్మినేని విజయ్ బాబు, మండల నాగగ్రీను, తోట చలపతి, సైదులు, చెరుకుపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ దినోత్సవ వేడుకలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క ను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షులు సరికింటి వీరభద్రం, మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరపురం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో మొక్క నాటే కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పర్యావరణ ఇంజనీర్ రవీంద్ర, సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బౌద్ధక్షేత్రం వద్ద మొక్కలు నాటారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, బుద్ధ విహార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బంతె సద్ధ రక్షిత, కాసాని నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు దుద్దెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని

**మొక్కలు నాటిన దాక్టర్లు, వాకర్స్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్లు, పెద్ద ఆదిశంకర్ రావు, శోభాదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొక్కలు నాటారు, అదేవిధంగా పెవిలియన్ గ్రౌండ్ లో చెత్తను తొలగించేందుకు చిన్న ట్రాలీని అందజేశారు. వారిని సంరక్షించాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులకు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే చర్యలు అవసరమన్నారు. ప్రతి ఇంటా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు రామనాథం, ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, సభ్యులు విజయ్, వెంకట్, కృష్ణారావు, దామోదర్ రెడ్డి, ఎజిటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, రమ శేఖర్ డాక్టర్ రాంబాబు, చంద్రశేఖర్, నరసింహారావు, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా కోర్టుల ప్రాంగణంలో వనమహోత్సవం

**- పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కోర్టుల ప్రాంగణంలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం జిల్లా కోర్టుల ప్రాంగణంలో హరితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, జిల్లా అటవీ శాఖ అధికారులు కలిసి మొక్కలు నాటారు.ఉదయం 10 గంటలకు జిల్లా అదనపు న్యాయమూర్తులు, జామ, మామిడి, ఉసిరి, మర్రి, రావి, కానుగ ఇతర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, పాల్గొన్నారు.ఖమ్మం బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదేవిదంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పరిధి రేంజర్, సిబ్బంది మొక్కలు, నాటి,ట్రీ గార్డులు, ఎరువులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తులు మాట్లాడుతూ "కాలుష్యం కోరలు చాస్తున్న నేటి కాలంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరం. 'మొక్కలు నాటుదాం, భవిష్యత్‌ను కాపాడుదాం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. మొక్క నాటడమే కాదు, అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలి. న్యాయ స్థానాలు న్యాయంతో పాటు పచ్చదనానికి కూడా నెలవు కావాలి" అని ఆకాంక్షించారు. అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ "తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పర్యావరణ దినోత్సవం వారోత్సవాలు జరగనున్నాయని తెలిపారు,ఈ ఏడాది జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లా కోర్టు వంటి ప్రభుత్వ కార్యాలయాలు ముందుకు రావడం శుభపరిణామం. నాటిన మొక్కలకు మూడు సంవత్సరాల పాటు అటవీ శాఖ సహకారం ఉంటుంది" అని తెలిపారు.




## సుడా కు "చెదలు"- అడుగు అడుగున నిధుల దుర్వినియోగం

**- అభివృద్ధి పనుల్లో భారీ అక్రమాలు- నాణ్యత ప్రమాణాలకు తూట్లు**

**- సిమెంటు వినియోగంపై తీవ్ర ఆరోపణలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర అభివృద్ధి విషయంలో ఖమ్మం నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ది రాజీపడని తత్వం. అయితే కాంట్రాక్టర్ల చేతి వాటం కారణంగా మంత్రి తుమ్మల సైతం అభాసు పాలవడం చోటు చేసుకుంటుంది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం సుడా నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు అడుగు అడుగున వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 16వ డివిజన్ లో అగ్రహారం ప్రాంతంలో రూ.48 లక్షలతో, లోటస్ హిల్స్ ప్రాంతంలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికి వదిలేశారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాడని, సిమెంటు వినియోగాన్ని తగ్గించి, నాసిరకం గంద్ర ఇసుకను ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించకుండానే బిల్లులు పొందడం కాంట్రాక్టర్‌కు అలవాటుగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. కార్పొరేషన్ ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో పర్యవేక్షణ లోపించిందని, అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాధనం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ పనుల్లో నాణ్యత కనిపించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బాధ్యతలు చేపట్టిన తొలి సారిగా బాధ్యతలు చేపట్టిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హయాంలోనే ఇటువంటి పరిస్థితులు నెలకొనడం పలు సందేహాలకు దారితీస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.అగ్రహారం, లోటస్ హిల్స్ ప్రాంతాల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులపై ఉన్నతాధికారులు వెంటనే సాంకేతిక తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణాల్లో నాసిరకం సామగ్రి వినియోగిస్తూ నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి కాంట్రాక్టర్ చేపట్టిన పనులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైతే ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అతనిని బాక్ల్ లిస్ట్ లో పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## ముజమిల్ బేగ్ కూతురు వివాహానికి హాజరైన షేక్ హాజీ బాబా

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు**

**కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ముజామిల్ బెగ్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెండ్లి కుమారుడు మహమ్మద్ సలీముద్దీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, స్టార్ టైలర్స్ వ్యవస్థాపకులు షేక్ యూనుస్, యువ నాయకుడు షేక్ సాదిక్, తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు

## నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం

**బోనకల్ తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ను**

**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**



రాథోడ్, బోనకల్, జూన్ 5: బోనకల్ మండల నూతన తహసీల్దార్‌గా సిహెచ్ సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.మండల ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ సేవా దృక్పథంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, గుండుపనేని సుధాకర్ రావు, కాకాని శ్రీను, ఇటుకల శ్రీను, ఉత్తుండు, ఏడుకొండలు, కనకయ్య మరిదు శేషు, జరుపల శివకృష్ణ, షేక్ బాజీ, విజయ్ టైగర్, అంతటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి దేప భాస్కర్ రెడ్డికి ఆహ్వానం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కోహెడలో**

**రూ. 2284.32 కోట్ల అంతర్జాతీయ పండ్ల మార్కెట్ శంకుస్థాపన!**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిపిసిసి మెంబర్ దీప భాస్కర్ రెడ్డికి అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ కి ఆహ్వానం పలికిన మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా, కోహెడ గ్రామంలో సుమారు రూ. 2284.32 కోట్ల భారీ నిధులతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక "అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్" శంకుస్థాపన మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ భాస్కర్ చారి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,నవరాజు, మచ్చేందర్ రెడ్డి,రఘుపతి,గణేష్ నాయక్,అంజయ్య,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## సదాశివపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన లి"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లిలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలు సందర్భంగా, ఈ రోజు (జూన్ 5) ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని సదావపేట మున్సిపాలిటీ లో



వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.మున్సిపల్ ఛైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ రేణుక మరియు కమిషనర్ టి. శివాజీ మాట్లాడుతూ, చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరమని తెలిపారు. చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడతాయని, ఉష్ణోగ్రతలను నియంత్రించి పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని పేర్కొన్నారు. వర్షపాతం పెరగడానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ గౌరవ కౌన్సిల్ సభ్యులు మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**- టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**- ఇంచార్జ్ డిపిఆర్ఓ ఆయ్యూబ్ ఖాన్ కు జర్నలిస్టుల బృందం వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయ్యూబ్ ఖాన్ ను టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.

తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన డబ్బులు
## మన లెక్కలు యాప్ ప్రారంభోత్సవం, భారీ ర్యాలీ




చింతూరు, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన డబ్బులు -- మన లెక్కలు" కార్యక్రమం ప్రారంభోత్సవం శుక్రవారం చింతూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులకు యాప్ వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏపిఎం సుధాకర్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా మహిళా సంఘ సభ్యులు తమ సంఘానికి సంబంధించిన లెక్కలు, పొదుపులు, రుణాలు, ఇతర ఆర్థిక వివరాలను పారదర్శకంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. దీంతో సంఘాల నిర్వహణలో జవాబుదారీతనం పెరగడంతో పాటు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకత నెలకొంటుందని తెలిపారు. అదేవిధంగా, సంఘ సభ్యులు తమ సంఘానికి సంబంధించిన అన్ని వివరాలను నేరుగా తమ మొబైల్ ఫోన్‌లోనే తెలుసుకోవడంతో పాటు, సంఘంలో ఎదురయ్యే సమస్యలను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ యాప్ నిర్వహణ కోసం గ్రామ సమాఖ్య పరిధిలోని ప్రతి 10 సంఘాలకు ఒక ఒక ఈ-నారి ని నియమించినట్లు తెలిపారు. ఈ-నారీ లు సంఘ సమావేశాలు నిర్వహించి యాప్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ప్రతి సభ్యురాలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ వివరాలను పరిశీలించేలా



మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. గ్రామ సమాఖ్యల పరిధిలో పనిచేసే "ఈ నారి" ల ద్వారా రాబోయే మూడు నెలల్లో అన్ని మహిళా సంఘ సభ్యులకు ఈ యాప్‌పై పూర్తి అవగాహన కల్పించి, ప్రతి సభ్యురాలు యాప్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవడం అదే విధంగా యాప్ నందు సమాచారం తప్పుగా ఉన్నట్లయితే సరిదిద్దడం వంటి కార్యక్రమాలు సమాచారం తప్పుగా ఉన్నట్లు అయితే సరి చేయడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం మండల సమైక్య పరిధిలోని కాకుండా మండలంలోని 45 గ్రామ సమైక్యల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు .మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామ సమాఖ్య నాయకులు, ఈ-నారీ లు, మహిళా సంఘ సభ్యులు, సంబంధిత వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతల నిర్మూలనకు బోనకల్‌లో కొత్త అధ్యాయం

**జెండర్ వనరుల కేంద్రం ఘన ప్రారంభం గృహ హింస, బాల్య వివాహాలు,**

**బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి**



తాసిల్దార్ సిహెచ్ సుధాకర్‌రాథోడ్, బోనకల్, జూన్ 5:సమాజంలో మహిళల సాధికారత, సామాజిక భద్రత, కుటుంబ సంక్షేమాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో బోనకల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెండర్ వనరుల కేంద్రాన్ని బోనకల్ తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో రమాదేవి, బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కేంద్రం ద్వారా అమలు చేయనున్న సామాజిక కార్యక్రమాలను ఆవిష్కరించారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అనేక సామాజిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వేదికగా ఈ కేంద్రం పనిచేయనుందని వారు పేర్కొన్నారు. గృహ హింస రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి కుటుంబంలో




పరస్పర గౌరవం, అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి ఆడపిల్లలందరికీ నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలో ఏ చిన్నారి కూడా పనిలోకి వెళ్లకుండా అందరూ విద్యను అభ్యసించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యపాన వ్యసనాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు, సలహా సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా మానవ అక్రమ రవాణా, జోగిని, బసివిని, మాతంగి వంటి దురాచారాలతో పాటు మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజాన్ని వెనక్కి నెట్టే ప్రతి సామాజిక రుగ్మతను పారద్రోలి బోనకల్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో
## దోస్త్ వాహనం బోల్తా, 15మందికి గాయాలు

**- తీవ్ర గాయాలైన ఇద్దరినీ భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు**



చింతూరు, నేటి శుభోదయ ::: సామర్లకోట మండలం మేడపాడు గ్రామానికి చెందిన కొంతమంది విహారయాత్రకి శుక్రవారం దోస్త్ వాహనంలో సుమారు 25 మంది బయలు దేరారు. మారేడుమి ల్లి సందర్శించిన అనంతరం చింతూరు మండలంలోని వాటర్ ఫాల్స్ కు సందర్శనార్థం బయలుదేరారు. ఓవర్





లోడ్ అవ్వడంతో డ్రైవర్ అదుపుతప్పి ఘాట్ రోడ్లో దుర్గాదేవి గుడి సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనకి సంబంధించిన వివరాలను ఎస్పి హేమంత్ కుమార్ వివరిస్తూ ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయని . తీవ్ర గాయాలైన ఇద్దరిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఓవర్ లోడ్ తోటి, సుమారు పాతికమందిని ఎక్కించి డ్రైవింగ్ చేసినందుకు డ్రైవర్ పై నమోదు చేయడం జరిగిందని చెప్పారు. సకాలంలో పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య సిబ్బంది స్పందించారని తెలిపారు.

## శ్రవణ నక్షత్రం సందర్భంగా ఘనంగా
## కల్యాణ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం



నేరెడ్ మెట్ , జూన్ 5: వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుకల్యాణ మహత్యాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. 400 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి ఆశీర్వాదాలు పొందారు. కాగా, ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ ప్రకటించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరింది. బ్రహ్మోత్సవాల నిర్వహణకు భక్తులు నగదు లేదా వస్తు రూపంలో సహకరించాలని దేవస్థాన కమిటీ విజ్ఞప్తి చేసింది.



## చింతూరులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం





చింతూరు, నేటి శుభోదయ :::ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మాజీ బిజెపి మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి మొక్కలు నాటారు. తొలుత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఆవరణలో, అనంతరం చట్టి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్, మడివి కన్నారావు, మడివి రాజులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి రెప్పపాటులో
## తప్పించుకున్న కాపరి నేలకొండపల్లి,



నేటి శుభోదయ ::: విద్యుత్ షాక్ తో ఓ మేక మృతి చెందగా కాపరి రెప్పపాటు లో ప్రమాదం నుంచి తప్పించు కున్నాడు. బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఆచార్లగూడెం కు చెందిన మార్తి వెంకటనర్సయ్య అనే గొర్రెల కాపరి రోజు మాదిరిగానే గొర్రెల మంద ను శుక్రవారం మేతకు తీసుకెళ్లాడు. గ్రామ శివారు లో పంట పొలంలో విద్యుత్ తీగ పడి ఉంది. అది గమనించని గొర్రెల మంద తో కాపరి వెంకటనర్సయ్య అటు వైపుగా వెళ్లారు. అందులో ఓ మేక కు వైరు తగలటంతో అక్కడిక్కడే మృతి చెందింది. రెప్పపాటులో వెంకటనర్సయ్య తీగ ను తాకకుండా వెనుతిరగటంతో పాటు, మిగతా మంద ను అటు వైపు రాకుండా తరిమేశారు. దీంతో పెను ప్రమాదం 'తప్పింది. బాధిత రైతు రూ.15 వేల వరకు నష్టం వాటిల్లిందని"వాపోయారు. విద్యుత్ తీగ తెగి పంట పోలాలలో పడి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. బాధిత రైతుకు విద్యుత్ శాఖ అధికారుల నుంచి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## ఒక్క మొక్క నాటితే భవిష్యత్తు తరాలకు
## గొప్ప బహుమతి ఇచ్చినట్టే సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో.. గ్రామసభ నిర్వహించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత నేడు మనం నాటే ఒక్కొక్క రేపటి తరానికి మనం ఇచ్చే ఆక్సిజన్ బహుమతి అని పిలుపునిచ్చారు ప్రతి ఇంటికి ఒక చెట్టు ప్రతి గుండెకు స్వచ్ఛమైన ఊపిరి అనే నినాదంతో ముందుకు సాగాలని, భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని హరిత తెలంగాణను అందించడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటి దాని సంరక్షించాలని కోరారు చెట్టు నరకడం ఒక్క నిమిషం చెట్టు పెంచడం ఒక తరం అని తెలిపారు.... ఈ యొక్క కార్యక్రమంలో...ఉపసర్పంచ్ షేక్ ఎజాస్,వార్డు మెంబెర...

## మహిళ సంఘాల భవనాలు శర వేగంగా పూర్తి చేయాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మహిళ సంఘాల భవనాలు శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం లో శుక్రవారం మహిళ సంఘం భవనం ను శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మహిళల ను ఆర్థికంగా నిలిపేందుకు ప్రభత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కోన్నారు. నూతనంగా నిర్మించనున్న భవనాలు సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలని సూచించారు. మండలం లోని భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో బడి బాట ర్యాలీ లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ దివ్యాంగ విద్యార్థి . భవిత కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ దండా రంగయ్య, ఉప సర్పంచ్ రాసాల నవీన్, పీఆర్.ఏఈ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు పల్లం పిచ్చయ్యకు విజయవాడలో సత్కారం



సత్తుపల్లి , నేటి శుభోదయ ::: సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు, సృజన సాహితీ సమాఖ్య సభ్యుడు పల్లం పిచ్చయ్యను శుక్రవారం విజయవాడలో సత్కరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దార్ద కాలెజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్,ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమీషన్ తదితర సంస్థలు జాతీయస్థాయి ఆర్ట్స్ ఎగ్జిబిషన్ తోపాటు చిత్రలేఖన పోటీలు 'మన ప్రకృతిని మనమే కాపాడుకుందాం' అనే నినాదంతో నిర్వహించారు. ఇందులో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రెండు వందల మంది చిత్రకారులు పాల్గొనగా సత్తుపల్లి నుండి పల్లం పిచ్చయ్య హాజరయి పర్యావరణ నేపథ్యంలో చిత్రాన్ని గీసారు. అనంతరం సిద్దార్ద కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత,వ్యవస్థాపకులు పి.రమేష్ పిచ్చయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గట్టే వాసు,రామకృష్ణ, ఆడమ్స్, పి.నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరిరావు, మాదిరాజు మాలతి,మధుసూదన రాజు పిచ్చయ్యకు అభినందనలు తెలియచేసారు.



## హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన "థ్రెడ్ పోచంపల్లి"

**తెలంగాణ ప్రసిద్ధ ఇకత్ వారసత్వానికి అద్భుత వేదిక**

**:జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**




హైదరాబాద్,జూన్05(నేటి శుభోదయ):హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన "థ్రెడ్ పోచంపల్లి"--తెలంగాణ ప్రసిద్ధ ఇకత్ వారసత్వానికి అద్భుత వేదిక తెలంగాణకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిన పోచంపల్లి ఇకత్ కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న "థ్రెడ్ పోచంపల్లి" ప్రదర్శనను హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,హాల్-4లో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు,చేనేత కళాకారులు,పరిశ్రమ ప్రతినిధులు,చేనేత ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం తెలంగాణ జానపద కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రారంభమై సందర్శకులను ఆకట్టుకుంది. ప్రత్యేకంగా రూపొందించిన ప్రవేశ మండపంలో సంప్రదాయ మగ్గాల ప్రదర్శన,పద్మశ్రీ పురస్కార గ్రహీతల చేత రూపొందించిన అద్భుత హస్తకళాఖండాలు,సహజ రంగులు,వాటి తయారీకి ఉపయోగించే పదార్థాల ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆధునిక ఏఐ ఎక్స్‌పీరియన్స్ బూత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సందర్శకులు వర్చువల్‌గా పోచంపల్లి ఇకత్ దుస్తులను ధరించి ఆ అనుభూతిని పొందే అవకాశం కల్పించారు. ఇకత్ తయారీ ప్రక్రియను దశలవారీగా వివరిస్తూ ప్రత్యేక విజువల్ గ్యాలరీని కూడా ఏర్పాటు చేశారు. 100కు పైగా స్టాళ్లలో సంప్రదాయ చీరలు,ఆధునిక ఫ్యాషన్ దుస్తులు,పురుషుల వస్త్రాలు,గృహ అలంకరణ ఉత్పత్తులు,జీవనశైలి ఉత్పత్తులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. పోచంపల్లి నేయకళ ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఎలా విస్తరిస్తోందో ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తోంది. తెలంగాణ టూరిజం శాఖ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై,పోచంపల్లి గ్రామ సందర్శనకు ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను ప్రచారం చేస్తోంది. వీటి ద్వారా సందర్శకులు నేరుగా నేత కుటుంబాలను కలుసుకుని, సంప్రదాయ మగ్గాల పనితీరును వీక్షించే అవకాశం పొందనున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..తెలంగాణ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్,సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించి,అసలైన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా వేలాది నేత కుటుంబాలకు మద్దతు అందించాలని కోరారు. పోచంపల్లి ప్రాంతీయ వంటకాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆహార స్టాళ్లు సందర్శకులకు సాంస్కృతిక అనుభూతిని కలిగిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "థ్రెడ్ పోచంపల్లి" ప్రదర్శన జూన్ 7, 2026 వరకు కొనసాగనుంది. తెలంగాణ చేనేత వైభవాన్ని తెలుసుకోవడానికి,అనుభవించడానికి,ప్రోత్సహించడానికి ఇది అరుదైన అవకాశంగా నిలవనుంది.

## క్లస్టర్ సూపర్‌వైజర్ల నియామకానికి
## వ్యతిరేకంగా ఖమ్మం డిసిసిబి ఉద్యోగుల నిరసన




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డిసిసిబిలో నూతనంగా ప్రవేశ పెట్టిన వివాదాస్పద సూపర్వైజర్ ఉత్తర్వుల, సర్వీస్ రెగ్యులేషన్స్ కు వ్యతిరేకంగా కొత్త క్యాడర్ (బిఈఓఎం) విషయంలో ఉద్యోగ సంఘాలు, టిసిసిబిఈఏ రాష్ట్ర అసోసియేషన్ పలు దఫాలుగా సీఈఓ తో జరిపిన చర్చలు విఫలమైనందున క్లస్టర్ సూపర్‌వైజర్ల నియామకానికి వ్యతిరేకంగా "టిసిసిబిఈఏ" (తెలంగాణ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్) పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి) ఉద్యోగులు గత రెండు రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ విధులకు హాజరయ్యారు. అనంతరం భోజన విరామ సమయంలో (లంచ్ అవర్) బ్యాంక్ ప్రాంగణంలోకి వచ్చి, యాజమాన్య వైఖరిపై పెద్ద పెట్టున దిక్కులు పెక్కటెల్లాల తీవ్ర నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తాము నిర్ణీత పనివేళల కంటే అదనంగా ఎలాంటి అదనపు పనులు చేయబోమని స్పష్టం చేశారు. యాజమాన్యం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు, అసోసియేషన్లు కు చెందిన నేతలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో టిసిసిబిఏ జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, డి సి సి బి ఇ. యు జిల్లా కార్యదర్శి బి రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా డీసీసీబీ పరిధిలో 51 బ్రాంచి ల సిబ్బంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలియ జేశారు. ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



## పర్యావరణం పై అవగాహన కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో జోయాలుకాస్ షోరూమ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలియజేస్తూ మున్సిపల్ ఉద్యోగులకు



పూల మొక్కలను అందజేశారు. పచ్చదనం పెంపొందించడం, మొక్కల సంరక్షణ ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూచించారు.

## కన్నతల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

**– ఖమ్మం జిల్లాలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం**

**– పిలుపునిచ్చిన బీజేపీ నేత రంగారాజు రుక్మారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ తమ కన్నతల్లి పేరుతో ఒక మొక్కను నాటి, ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారాజు రుక్మారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలోని ఎదలాపురం మున్సిపాలిటీ, వైరా మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో కలిసి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంగారాజు రుక్మారావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు "ఏక్ పేడ్ మా కే నామ్" అనే ఒక అద్భుతమైన పిలుపునిచ్చారని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో, ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించేలా ఇదొక ప్రజా ఉద్యమంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 2014 నుంచే పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించేలా అనేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 260 కోట్లకు పైగా మొక్కలు నాటడం ద్వారా భారతదేశాన్ని హరితమయం చేస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కేంద్రం గొప్ప కృషి చేస్తోందని కొనియాడారు.ప్రకృతిని కాపాడుకోవడం, వాతావరణ సమతుల్యతను పరిరక్షించడం ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని, ఇది మనందరి కనీస బాధ్యతని రుక్మారావు స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలందరూ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రతి ఇంట్లో తల్లి పేరుతో ఒక మొక్కను నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ నాయక్, జిల్లా కో-కన్వీనర్ శ్రీరామనేని మణి, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి సాయి, వేల్పుల సుధాకర్, ఆర్వీఎస్ యాదవ్, కోటమర్తి సుదర్శన్, సత్తి నాగరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ యువత బాధ్యత




ఖమ్మం, నేటి శుభోదయ ::: మేర యువ భారత్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ సహకారంతో ఖమ్మం నగరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమాశంకర్, జిల్లా అధ్యక్షులు గోగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ యువత బాధ్యత అని చెట్లు పెంచడం వల్ల మానవాళికి ఆక్సిజన్ అందడం తో పాటు వర్షాలు కురవడం , కాలుష్య నిర్మూలన చెట్లు పెంపకం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు సంవత్సరానికి కనీసం రెండు మొక్కలు నాటినట్లయితే రాబోయే రోజుల్లో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా రేడియేషన్ మరియు గ్లోబల్ వార్మింగ్ ను పూర్తిగా తగ్గించవచ్చని తెలియజేశారు . ఈ సందర్భంగా యువతతో పది మొక్కలను నాటించి అవగాహన ర్యాలీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు . అనంతరం యువత వేసిన పోస్టర్ పెయింటింగ్ లను పరిశీలించి బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రచ్చ సతీష్ , మోహన్ , సారిక , ఉపేందర్ , కల్లేపు అఖిల మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రీ ప్రైమరీ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**



మంథని, జూన్-05,నేటి శుభోదయ:మంథని మండలంలో ఎంపీపీ ఎస్ గౌతమి నగర్ పాఠశాలకు ఇటీవల మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతులకు గాను ఆయాలు మరియు ఇన్స్ ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. పది నెలల గౌరవ వేతనం లభించే ఈ పోస్టులలో ఇన్స్ ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత మరియు ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి అర్హతగా ఉంటుందని, వీటికి 18 నుండి 44 సంవత్సరాల వయసు ఉన్నవారు అర్హులని, ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ సామాజిక వర్గాలకు వయసు సడలింపు ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఇట్టి పోస్టులకు తమ దరఖాస్తులను జెడ్ పి హెచ్ ఎస్ (బాయ్స్)-మంథని పాఠశాల యందు ఈనెల 9వ తేదీలోగా సమర్పించాలని పేర్కొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలు జనబాహుళ్యానికి అందుబాటులో ఉండేలా మరింత విస్తృతపర్చాలి




ఖమ్మం,నేటి శుభోదయ ::: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలు జన బాహుళ్యానికి అందుబాటులో ఉండేలా మరింత విస్తృత పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా సలహా సంఘం గురువారం ఖమ్మంలో సమావేశమైంది.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో రోజురోజుకు చోటుచేసుకుంటున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బీఎస్ఎన్ఎల్ అందిపుచ్చుకుంటూ ప్రైవేట్ టెలికం కంపెనీలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, పల్లెలు, తండాలు, గూడంలకు కూడా బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించేందుకు చర్యలు చేపట్టవలసిందిగా



ఎంపీ రవిచంద్ర అధికారులను కోరారు.మరింత నాణ్యత ప్రమాణాలతో కూడిన సేవలతో పాటు 5జీ సేవలు కూడా వినియోగదారులందరికి అందుబాటులోకి వచ్చేలా మరిన్ని టవర్స్ ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరు చేయాల్సిందిగా పార్లమెంటులో ప్రస్తావించడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పీ.వెంకటేశం పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు, శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

## జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారులకు టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపర్డెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడెడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్కులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, 2026- 27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్కులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

**= బాధ్యతగా కాపాడండి కేఎల్ఆర్**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటండి - బాధ్యతగా కాపాడండి.చెట్టు లేనిదే - మానవాళికి మనుగడ లేదు ప్రకృతిని మనం కాపాడితే - అది మన భవిష్యత్ తరాలను కాపాడుతుంది. పర్యావరణం బాగుంటే - సమస్త జీవరాశులు బాగుంటాయి.కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న నగరాల్లో ఉష్ణతాపం పెరుగుతుంది- ప్రతీ ఇంట్లో మొక్కలు నాటండి - చల్లదనంతో ఉండండి.మొక్కలు, విత్తనాల ద్వారా వచ్చే ఫలాలు పక్షులు, జంతువులు, మానవులు తింటాయి. - దానం చేసినంత గొప్ప విలువ.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ప్రకృతి మనకు జీవనాధారం, స్ఫూర్తి, భవిష్యత్తుకు మార్గదర్శకం. నేడు వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని ఒక సందేశంలో పేర్కొన్నారు.ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు.

## శామీర్‌పేట్ సీఐ నరసింహారెడ్డికి వంగ వెంకట్‌రెడ్డి సన్మానం



శామీర్‌పేట, జూన్ 5: షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండ నరసింహారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో ఆయనకు ఉన్న అనుభవంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సీఐ నరసింహారెడ్డి ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. 5ఎస్ ఎమ్ పి టి 3శామీర్ పేట ఇన్స్పెక్టర్ కె. నరసింహ రెడ్డి ని కలసి శాలువా కప్పి వెల్కమ్ చెపుతున్న సీనియర్ టిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి

## ఈఎస్ఐ డిస్పెన్సరీ అభివృద్ధికి జెనోటెక్ చేయూత




శామీర్‌పేట, జూన్ 5: సన్ ఫార్మా గ్రూప్‌కు చెందిన జెనోటెక్ లాబొరేటరీస్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా షామీర్‌పేట్ ఈఎస్ఐ డిస్పెన్సరీకి సుమారు రూ.10 లక్షల విలువైన మౌలిక సదుపాయాలను అందజేసింది. క్యాబిన్ పార్టిషన్లు, ప్రధాన గేట్, ఎయిర్ కూలర్లు, ఏసీలు, వాటర్ ప్యూరిఫైయర్లు తదితర సామగ్రిని జెనోటెక్ సీఈఓ డా. సచిన్ గవండారే, హెచ్ఆర్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, కంపెనీ సెక్రటరీ అదుల్ గఫూర్, అడ్మిన్ ప్రతినిధి ఐ. నరసింహారెడ్డి కలిసి ఈఎస్ఐ డిస్పెన్సరీ ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డా. కనకదుర్గాదేవికి అందజేశారు.ఈ సందర్భంగా డా. సచిన్ గవండారే మాట్లాడుతూ ప్రజారోగ్య సేవల బలోపేతానికి తమ సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అందించిన సదుపాయాలు రోగులు, సిబ్బందికి ఎంతో ఉపయోగపడతాయని డా. కనకదుర్గాదేవి పేర్కొంటూ జెనోటెక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ అధికారులు, వైద్య సిబ్బంది, జెనోటెక్ ప్రతినిధులు పాల్గొన్నారు.5ఎస్ ఎమ్ పి టి 2:జెనోటెక్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో శామీర్‌పేట ఈఎస్ఐ డిస్పెన్సరీకి మౌలిక సదుపాయాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు, ఈఎస్ఐ అధికారులు.

## నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్

**-2025 లో ఎన్నికైన విద్యార్థులు**



(నిజామాబాద్ రూరక సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిభా పురస్కార పరీక్షలో సత్తా చాటారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' (చీవీమీ) పరీక్షలో, మన పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పారిపల్లి శ్రీనీత మరియు కమల్ శెట్టి శ్రీ ఆదిత్య ఎంపికై పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారు.చీవీమీ పరీక్ష ప్రాముఖ్యత:చీవీమీ అనేది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక



గొప్ప పథకం. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత మరియు విశ్లేషణాత్మక సామర్థ్యాలను గుర్తించి, వారి ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తారు. ఈ ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం తరపున నాలుగు సంవత్సరాల పాటు (9వ తరగతి నుండి 12వ తరగతి వరకు), ఏటా రూ. 12,000/- చొప్పున స్కాలర్‌షిప్ అందించబడుతుంది. ఇది ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ఎంతో దోహదపడుతుంది.అభినందనలు:ఈ అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఏఏపీసీ (ఆమ్మాజ) చైర్‌పర్సన్ శ్రీ కాంతమ్మ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. విద్యార్థుల కృషిని, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయుల శ్రమను వారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో 2023లో నమోదు చేసిన క్రైం నంబర్ 96/2023 కేసులో నిందితుడు రాజేంద్ర (35)పై అపహరణ,అక్రమ నిర్బంధం,అత్యాచారం మరియు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన ఎల్.బి.నగర్‌లోని అత్యాచారాలు,పోక్సో కేసుల వేగవంతమైన విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానం (ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు) నిందితుడిని దోషిగా నిర్ధారించింది.ఈ మేరకు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది. అలాగే బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పహాడీషరీఫ్ పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## పచ్చదనం పెంచుదాం, కాలుష్యాన్ని తగ్గిద్దాం



మధిర, నేటి శుభోదయ :: ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని షేర్ చేయూత మత్తు పదార్థదాల పునరావాస కేంద్రంలో సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని దానివలన భవిష్యత్తు తరాలకు సహజ వనరులు ఇచ్చిన వారం అవుతామని తెలిపారు. మరొక అతిథి శామ్యూల్ పాల్, మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నాటే ప్రతి మొక్కను సంరక్షిచాలని ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఇక్కడ నుండి మత్తు పదార్థాల నుండి విముక్తి పొందిన వారు రికవరీ వారియర్స్ మారి మరికొంతమందిని మార్చాలని చెప్పారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ చెట్టు మనకు నీడనిస్తుంది, గాలినిస్తుంది, జీవనాన్ని ఇస్తుంది. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ప్రకృతికి తమ వంతు సేవ చేయాలి. మరొక అతిథి మాధవరపు నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు తెలంగాణా రాష్ట్ర నేత్ర, అవయవ దాన ట్రస్ట్ మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని 1972లో స్టాక్‌హోమ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణ సదస్సు అనంతరం ప్రారంభించారు. 1974 నుండి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి సమస్యలు పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారాయి. ఈ సమస్యలను తగ్గించడానికి ప్రతి వ్యక్తి మొక్కలు నాటడం,



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వంటి చర్యలు చేపట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ యెన్నం కోటేశ్వరరావు, 1వ వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష, షేర్ సిబ్బంది, బాధితులు పాల్గొని మొక్కలు నాటారు.

# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు..హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు..కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు..**

**జిల్లా టి యు డబ్ల్యు జే అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం గురువారం నాడు తీసుకెళ్లటంతో ఈ మేరకు జిల్లా విద్యాధికారి శుక్రవారం నాడు ఉత్తర్వులు ఇచ్చారు.ఉత్తర్వు కాపీలను డి ఈ ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి కి,అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి కి,డి ఈ ఓ వెంకటేశ్వర్లు కు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆదేశాలు అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.ఈ మేరకు ఆయా మండలాల ఎంఈఓ లకు కుడా సూచిస్తామని, ఉత్తర్వు కాపీలను పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మారాటీ రవి, జర్నలిస్ట్ నేతలు కరుణాకర్, భాస్కర్ , భార్గవ్, శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ కాలనీలో మహిళ అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు



(నేటిశుభోదయ మహేశ్వరం జూన్ 05:)రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జల్ పల్లి గ్రామంలోని శ్రీరామ్ కాలనీకి చెందిన వడ్డే ఉసేన్ (30) ఫిర్యాదు మేరకు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మహిళ అదృశ్యం కేసు నమోదు అయింది.ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం,నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిట్టనూర్ గ్రామానికి చెందిన వడ్డే ఉసేన్ తన భార్య వడ్డే పద్మ (29) మరియు ముగ్గురు పిల్లలతో కలిసి ఆరు నెలల క్రితం ఉపాధి నిమిత్తం శ్రీరామ్ కాలనీకి వచ్చి అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు.వీరిద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.వడ్డే పద్మ నార్సింగిలోని రాజా పుష్ప అపార్ట్‌మెంట్స్‌లో హౌస్‌కీపింగ్ పనులు చేస్తోంది.ఈ నెల 2వ తేదీన ఆమె తన మరిది హనుమంతు ఇంటికి వెళ్లి అక్కడే రాత్రి బస చేసింది.3వ తేదీ ఉదయం భర్త పనికి వెళ్లగా,మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఫోన్‌లో మాట్లాడిన పద్మ తన యజమానురాలు పెండింగ్ జీతం తీసుకోవడానికి మెహదీపట్నం రావాలని చెప్పిందని, పిల్లలను ఇంటి వద్ద వదిలి అక్కడికి వెళ్తున్నట్లు తెలిపింది.అయితే సాయంత్రం వరకు ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో భర్త పలుమార్లు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించాడు. అనంతరం బంధువుల ఇళ్లలో,మెహదీపట్నం పరిసర ప్రాంతాల్లో మరియు ఇతర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.అదృశ్యమైన మహిళ గోరువర్ణం,గుండ్రటి ముఖం, సుమారు 5.3 అడుగుల ఎత్తు కలిగి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.తన భార్య అదృశ్యంపై ఆమె పిన్ని రాధపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదుదారు తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## 8న మియాపూర్ మెట్రో నందు జరిగే సి ఎం సభను జయప్రదం చేయండి



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:తెలంగాణను కేవలం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా కాకుండా,ప్రపంచం వైపు చూసే రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దూరదృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీ,రేడియల్ రోడ్లు,రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జూన్ 8వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి శ్రీకారం చుట్టేవిధంగా మియాపూర్ మెట్రో నందు నిర్వహిస్తున్న భారీ బహిరంగసభ వేదిక ఏర్పాట్లను డిసిసి అధ్యక్షులు చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి ,మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ,కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ,కుత్బులాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పరిశీలించారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృక్పథం అభివృద్ధి ఫలాలు తెలంగాణలోని ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి చేరేలా చేయడమే వారి లక్ష్యం" అనే భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, మౌలికసదుపాయాలు, పెట్టుబడులు, విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, సాగునీరు, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు..ఈ సందర్భంగా శేరిలింగంపల్లి అభివృద్ధి పనులకోసం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , మంత్రుల సభను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజానీకానికి పిలుపునిచ్చారు..

## బోనకల్‌లో ప్రోటాన్ ఆగ్రో కెమ్ నూతన ప్రాంగణంలో పునఃప్రారంభం

**రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యం**

**ప్రోటాన్ ఆగ్రో కెమ్ ఔట్‌లెట్ ప్రారంభోత్సవానికి విశేష స్పందన**



రాథోడ్, బోనకల్, జూన్ 5: బోనకల్ మండల కేంద్రంలోని ప్రోటాన్ ఆగ్రో కెమ్ పురుగుమందుల ఔట్‌లెట్ కొత్త చిరునామాలో శుక్రవారం ఘనంగా పునఃప్రారంభమైంది. ఖమ్మం రోడ్డులోని కొండభాయ్ గ్యారేజ్ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన ప్రాంగణంలో బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు, గడ్డి మరియు కలుపు నివారణ మందులు, వివిధ రకాల పురుగుమందులు, సూక్ష్మ పోషకాలు కంపెనీ తయారీ ధరలకే అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోనకల్లు మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడుతూ,... "వ్యవసాయమే మన దేశానికి వెన్నెముక. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. ప్రోటాన్ ఆగ్రో కెమ్ సంస్థ బోనకల్‌లో కొత్త ప్రాంగణంలో ప్రారంభం కావడం రైతులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ. సంస్థ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో.. పార కోటేశ్వరరావు, పార ప్రసాద్, తిరుపతిరావు, జరుపుల శివకృష్ణ, మరిదు శేషూ, షేక్ బాజీ, రైతులు, వ్యవసాయ రంగానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థినికి ఘోర ప్రమాదం

**- చావుబతుకుల మధ్య పోరాడుతున్న స్పందన**

**- ప్రమాదం ఎలా జరిగింది**

**- ఐసీయూలో చికిత్స విషమంగానే పరిస్థితి**

**- రోదిస్తున్న కుటుంబం , వీసా, పాస్‌పోర్ట్ లేక ఇబ్బందులు - త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు**

అమెరికా, నేటి శుభోదయ ::: ఉన్నత చదువులు చదివి, కుటుంబానికి అండగా నిలవాలని ఎన్నో ఆశలతో అమెరికా వెళ్లిన ఓ తెలుగు విద్యార్థిని ఘోర ప్రమాదానికి గురైంది. మెట్రో రైల్వే స్టేషన్‌లో జరిగిన ఒక దురదృష్టకర సంఘటనలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతోంది. ఈ చేదు వార్త విన్న ఆమె కుటుంబ సభ్యులు, స్వగ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి ఆందోళనకు గురవుతున్నారు.

### - ప్రమాదం ఎలా జరిగింది

తెలంగాణ లోని మంచిర్యాల జిల్లా నస్పూర్ నాగార్జున కాలనీకి చెందిన శ్రీనివాస్, సునీత దంపతుల పెద్ద కుమార్తె స్పందన లగిశెట్టి (22). చెన్నైలో బీటెక్ పూర్తి చేసింది. ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లింది. ప్రస్తుతం ఆమె ఇల్లినాయిస్ రాష్ట్రంలోని చికాగో సమీపంలో గల ఎల్మ్‌హర్స్ట్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) రెండో సంవత్సరం చదువుతోంది.ఎప్పటిలాగే యూనివర్సిటీలో క్లాసులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో మెట్రో రైల్వే స్టేషన్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్‌లోని మెట్ల మార్గంలో నడుస్తుండగా స్పందన ఒక్కసారిగా బ్యాలెన్స్ కోల్పోయి సుమారు 25 అడుగుల ఎత్తు నుండి కిందపడిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయం కావడంతో పాటు ఛాతీ, వెన్నెముక భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.



### ఐసీయూలో చికిత్స విషమంగానే పరిస్థితి

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు, రైల్వే సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇల్లినాయిస్‌లోని 'అడ్వకేట్ లూథరన్ జనరల్ హాస్పిటల్' ఐసీయూ విభాగంలో స్పందనకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ప్రస్తుతానికి ఆమె పరిస్థితి అత్యంత విషమంగానే ఉందని సమాచారం.

### రోదిస్తున్న కుటుంబం, వీసా, పాస్‌పోర్ట్ లేక ఇబ్బందులు

కూతురు అమెరికాలో ప్రాణాపాయ స్థితిలో ఉందన్న వార్త తెలిసి స్పందన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కన్నకూతురిని గుండెలకు హత్తుకోవాలని ఉన్నా వారి వద్ద పాస్‌పోర్ట్, వీసా లేకపోవడంతో వెంటనే అమెరికా వెళ్లలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు.స్పందన తండ్రి శ్రీనివాస్ మంచిర్యాలలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇద్దరు కుమార్తెలను కష్టపడి చదివిస్తున్నారు. గతంలో జరిగిన ఒక ప్రమాదంలో ఆయన చేయి, కాలు కొంతమేర దెబ్బతిన్నప్పటికీ కుటుంబ భారాన్ని మోస్తూ కూతురిని విదేశాలకు పంపించారు. అంతలోనే ఈ ఘోరం జరగడంతో ఆ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురవుతోంది.

### - ప్రభుత్వ సాయం కోసం అభ్యర్థన

కూతురిని చూసేందుకు విదేశాలకు వెళ్లేలా సాయం చేయాలని స్పందన కుటుంబ సభ్యులు గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి వేడుకున్నారు. దీనిపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.. స్పందన తల్లిదండ్రులకు అత్యవసర ప్రాతిపదికన పాస్‌పోర్ట్, వీసా ప్రక్రియలు పూర్తయ్యేలా చూస్తామని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### - త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతో కష్టపడి పైచదువుల కోసం వెళ్లిన స్పందన. ఈ ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడాలని, త్వరగా కోలుకుని తిరిగి ఇంటికి రావాలని బంధువులు, స్నేహితులు, స్థానిక ప్రజలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. స్పందన ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఆందోళనతో ఎదురుచూస్తున్నారు.

## సిపిఐ ప్రజాపోరాటాలు, కూనంనేని ప్రగతికి ఆకర్షితులై భారీగా చేరికలు

**- పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ సిపిఐ**

**- ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి**

**- అంబేద్కర్ నగర్ సమగ్ర అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం**

**- రాబోయే రోజుల్లో ఎర్రజెండా నీడన మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రగతి, సిపిఐ ప్రజాపోరాటాలకు ఆకర్షితులై పేద, బడుగు, బలహీన వర్గాలు భారీగా పార్టీలో చేరుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం అంబేద్కర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు శుక్రవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి ఆయన ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద ప్రజల ఆశాజ్యోతిగా సిపిఐ నిలిచిందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండానే అని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సేవలందిస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నగర్ గ్రామాభివృద్ధికి, అక్కడ దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వివరించారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు శ్రీను, మధు, ఎం. పుల్లయ్య, ఇనుగంటి రాజు, మహేష్, సారయ్య, భాస్కర్, పరిశుద్ధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, జగదంబ, మేఘనాథ్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మవాడలో అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన

**- మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**




మంథని, జూన్-05,నేటి శుభోదయ: మంథని మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మవాడలో అమృత్ 2.0 నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను శుక్రవారం పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవతో సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఈఈ సంపత్ రావు , డీఈఈ నరసింహ స్వామి , మంథని ఎంఏఈ మౌనిక ను నిర్మాణ స్థలానికి తీసుకువచ్చి పనుల పురోగతిని సమీక్షించారు. వచ్చే రెండు రోజులలో నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు నీటి కొరత లేకుండా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. మంథని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మంథనిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

## ఎం వి పాలెం స్కూల్ లో 160 మొక్కలు నాటిన ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కీర్తిశేషులు శ్రీరంగం సరోజిని జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు శ్రీరంగం సంపత్, స్వప్న దంపతులు ఎం వెంకటాయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం పెద్ద ఎత్తున 160 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం విద్యాలత, ఐ ఆర్ ఎం ఎస్ తుమ్మల మనోజ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కేసుగాని రాజశేఖర్ గౌడ్,డాక్టర్ కేసుగాని సృజనా గౌడ్, అన్నం శ్రీనివాసరావు, శ్రీరంగం రామకృష్ణ, గ్రామ సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్ , ప్రధానోపాధ్యాయులు గుండుమాల శ్రీనివాస్ రావు, పెద్దలు దుచ్చెర్ల సత్యనారాయణ, బండారు కృష్ణయ్య, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు, పర్యావరణవేత్తలు ప్రతి ఒక్కరు తల ఒక మొక్క వేసి వారి వారికి పర్యావరణం పై ఉన్న మక్కువని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వారి అమ్మ పేరుతో చేపట్టిన శ్రీరంగం సంపత్, స్వప్న దంపతులను ప్రముఖులు సత్కరించడం జరిగింది.

## సమాజ సేవకునికి రాష్ట్రస్థాయి గుర్తింపు

**అఖిలభారత విశ్వకర్మ మహాసభ**

**రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జంబోజు సమ్మయ్య నియామకం**



మంథని, జూన్-05,నేటి శుభోదయ:మంథని పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ వేదిక నాయకుడు జంబోజు సమ్మయ్య చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంథని ప్రాంత విశ్వకర్మ సంఘం నాయకులు శుక్రవారం హర్ష వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ జంబోజు సమ్మయ్య చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి నియామక ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు.ఈ సందర్భంగా జంబోజు సమ్మయ్య చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ బంధువుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తానని సమ్మయ్య హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ సమాజ ఐక్యతకు, అభివృద్ధికి సామాజిక పురోగతికి తన వంతు సేవలను అందిస్తానని ఆయన తెలిపారు. సమ్మయ్య చారి అందరితో కలుపుగోలుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే కష్టజీవి అని సంఘం సభ్యులు కొనియాడారు. సమ్మయ్య చారి నియామకం పట్ల విశ్వకర్మ సంఘాల నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**పర్యావరణ ప్రేమికుడు సమ్మయ్య గౌడ్. పర్యావరణ సంపద పెంపొందించుకుందాం**

**విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి**




మంథని, జూన్ -05, నేటిశుభోదయ :మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకై యావత్ ప్రపంచం తక్షణ కర్తవ్యం పోషిస్తున్నతరహాలో మనమంతా ముందుకు ఎగుదామని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు. ఈ సందర్భంగా మంథని గంగాపురి నివాసి డాక్టర్ సమ్మయ్య పర్యావరణ ప్రేమికుడినీ ఘనంగా సత్కారిచారు. పర్యావరణ ప్రేమికుడిగా వందలాది చెట్లు నాటించడం, వాటిని పోషించడం లో చేసిన కృషి కి నంది అవార్డు, అలాగే ప్రముఖ సంస్థలతో సత్కరాలు పోందిన పకృతి ఘనాపాఠి. అంగవైఖ్యలం ఉన్నప్పటికీ తనదైన పర్యావరణ ప్రేమను చాటుతూన్నారు. మంథని ప్రాదేశికం గా చెట్ల ను పెంచే క్రమంలో తన వంతు బాధ్యత ను మోస్తానని తన సత్కార స్పందన గా విశదీకరించారు. సామాజిక సేవా సంస్థ గా వేలాది కార్యక్రమాలు నిర్వహించిన మంథని విద్యార్థి యువత రానున్న వర్ష కాలంలో ప్రజా ప్రయోజిత కూడలి లో సుమారు వెయ్యి మొక్కలు నాటి వాటిని వృక్షాలు గా తీర్చీ దిద్దుతామన్నారు. పర్యావరణ పాటలు ప్రసంగాలతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమ అధ్యక్షులు గా కొండేల మారుతి, పర్యావరణ గౌరవ పురస్కార స్వీకృతులు డా. సమ్మయ్య.. పర్యావరణ ప్రేమికులు డాక్టర్ తాటి సమ్మయ్య గౌడ్, మల్లయ్య, వడ్లకొండ శ్రవణ్, రాహుల్, ఏగోళపు భద్ర, అభిషేక్, అన్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి -65 నిర్మాణ పనులకు సంభందించిన అన్ని శాఖల అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి-65 నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. సంయుక్తంగా జాతీయ రహదారి అథారిటీ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, విద్యుత్ శాఖ, ఆర్‌డబీ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారుల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రహదారులపై ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, డైవర్షన్ సూచికలు, తగిన లైటింగ్ వంటి భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినకుండా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో జాతీయ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారుల డీఈఈ రామకృష్ణ, ఈఈ శ్రవణ్ ప్రకాష్, జీఎం రమేష్, ఆర్‌కేసీపీఎల్ కాంట్రాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఆర్డీఓ,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# పచ్చని భవిష్యత్తు కోసం సంగెం సంకల్పం



కేశంపేట, నేటి శుభోదయ:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలం సంగెం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల చారి, ఉప సర్పంచ్ మహమ్మద్ షకీల్, పంచాయతీ కార్యదర్శి గోల్కొండ సందీప్ ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న అటవీ సంపద కారణంగా వాతావరణ మార్పులు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా, వర్షపాతం పెరగడానికి మరియు జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి దోహదపడతాయని వివరించారు. పచ్చదనం పెంపే సమాజ అభివృద్ధికి బాట అని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహణ

**మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**



మంథని, జూన్-05,నేటి శుభోదయ:మంథని 16వ అంగన్వాడి కేంద్రంలో "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు , ఎల్లెంకి వంశీధర్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు నిర్వహించారు. తదుపరి 10 మరియు 11వ వార్డు అంగన్వాడీ చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్నారులను అంగన్వాడికి పంపించడం వల్ల వారికి ప్రాథమిక విద్యతో పాటు ఆటల ద్వారా మానసిక, శారీరక వికాసం కలుగుతుందని తెలిపారు. అంగన్వాడి ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తూ, వివిధ విద్యా మరియు వినోదాత్మక కార్యక్రమాల ద్వారా వారి సృజనాత్మకతను పెంపొందిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా, చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారమైన పాలు, గుడ్లు, బాలామృతం తదితర ఆహార పదార్థాలను ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తోందని తెలిపారు. కావున ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మొక్కలు నాటుతున్న మక్తాల ఫౌండేషన్ సభ్యులు

**మజ్జిగ పంపిణీ చేస్తున్న మక్తాల ఫౌండేషన్ సభ్యులు.**

**పర్యావరణం ఒక్క రోజు ముచ్చట కాదు. ప్రతి రోజూ పాటించాల్సిన దీక్ష - మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జలంధర్ గౌడ్**

**మన భూమి - మన బాధ్యత నినాదంతో పచ్చదనం వైపు అడుగులు.**



సికింద్రాబాద్, జూన్ 5 (నేటి శుభోదయ): పర్యావరణం ఒక్క రోజు ముచ్చట కాదు. ప్రతి రోజూ పాటించాల్సిన దీక్ష అని మనం వేసే ప్రతి అడుగు భూమాతకు ఊపిరిపోసినట్లేనని మక్తాల పౌండేషన్ గ్రీనరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని మక్తాల ఫౌండేషన్ కార్యాలయం వద్ద మొక్కలు నాటి అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలందర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి. నిర్వహిస్తుందని. ఈ సంవత్సరం భూ పునర్వరణ ఎడారీకరణ, కరువును తట్టుకునే సామర్థ్యం నేపధ్యంలో నేలను కాపాడుకుందాం భవిష్యత్తును నిలబెట్టుకుందాం అనే నినాదంతో నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం నగరంలో మొక్కలు నాటడానికి స్థలం లేనందువల్ల కనీసం బకెట్లలో అన్న మొక్కలను నాటాలనే ఆలోచనకు రూపాంతరం చేస్తూ మొక్కలను పెంచుతూ భూతాపాన్ని తగ్గించడంలో మా వంతు కృషిని నిర్వహిస్తున్నామని వివరించారు. అడవుల నరికివేత. కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వల్ల భూమి రోజు రోజుకూ వేడెక్కుతోందని, ప్రస్తుతం 42డిగ్రీల సెల్సియస్ నుండి 45డిగ్రీల సెల్సియెస్ ఉన్న ఉష్ణోగ్రతలు భవిష్యతు లో 50 డిగ్రీల సెల్సియెస్ దాటే ప్రమాదం ఉందని, తెలంగాణలో దాదాపు 30% భూమి ఏదో రకంగా క్షీణిస్తుందని చెట్ల నరికివేత, రసాయన ఎరువుల వాడకం. నీటి వృదా వల్ల భూసారం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పుడే మేల్కోనకపోతే భవిష్యత్ తరాలు ఎడారిలో బతకాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విపత్తును ఆపాలంటే పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. ఇంకుడు గుంతలు, వాననీటి నిల్వ చేపట్టాలని సింగిల్ యూజ్ ప్లాస్టలకు పూర్తిగా దూరంగా ఉండాటని తడి పొడి చెత్త వేరు చేసి కంపోస్టు తయారు చేసి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.

12వ రోజు మజ్జిగ పంపిణీ....ముక్తాల పౌండేషన్ గత 12 రోజులుగా పాదచారులకు, వాహనదారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తూ, వేడి తీవ్రతకు గల కారణం చెట్లు శాతం తగ్గడమేనని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎండలు తగ్గే వరకు మజ్జిగ సేవ కొనసాగిస్తూ, వర్షాకాలం ప్రారంభం కాగానే భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని ప్రతి పౌరుడు బాధ్యతగా ఒక మొక్క నాటితే ఏసీలు, డాలర్లు అక్కర్లేదని ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు, పాఠశాలలు అందరూ కదలాలని మజ్జిగతో నేటి దాహాన్ని తీర్చాం. మొక్కలతో రేపటి ప్రాణం నిలబెడదామని జలంధర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో హరికుమార్, ప్రసన్న కుమార్, వేణు, శ్రీధర్ గౌడ్, ప్రకాష్, వేణుగోపాల్, వెంకట మోహన్, మదు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు..

## మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల విజయోత్సవాలను పురస్కరించుకొని వీధుల్లో మొక్కలు నాటే కార్యక్రమం

**:పసుపుల సందీప్ ముదిరాజ్.**



రాజేంద్రనగర్, జూన్05 (నేటి శుభోదయ):మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో ప్రజాభవన్, శివరాంపల్లి వద్ద "ఏక్ పెడ్ మా కే నామ్" వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. అలాగే స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ పరిశుభ్రత,హరితాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్,హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,బండారి బాలకృష్ణ,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,విజయ్ యాదవ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలి

**బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను**

**వెంటనే అందించాలి రాజకీయ పార్టీల ప్రతినిధుల**

**సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు విధానాన్ని వివరిస్తూ,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ తెలియజేశారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను అమలు చేసేందుకు అధికార యంత్రాంగం ఎంతో బాధ్యతాయుతంగా పని చేస్తుందని తెలిపారు.మరణించిన వారి పేర్ల తొలగింపు,శాశ్వతంగా వలస వెళ్లిన వారిని గుర్తించడం,అర్హులైన కొత్త ఓటర్ల పేరును జాబితాలో చేర్చడం కోసమే ఎస్.ఐ.ఆర్ అమలు జరుగుతోందని అన్నారు.ఇప్పటికే నిజామాబాద్ అర్బన్ మినహా మిగతా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో 90శాతం ప్రీ-మ్యాపింగ్ పూర్తయ్యిందని,అర్బన్ సెగ్మెంట్ లో 68 శాతం జరిగిందని వివరించారు.జూన్ 25 నుండి క్షేత్రస్థాయిలో జరుగనున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని,క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన జరపాలని,ప్రతి ఓటరు తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకునేలా చొరవ చూపాలని అన్నారు.ఎస్.ఐ.ఆర్ అమలులో బీ.ఎల్.ఓలతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కూడా అత్యంత క్రియాశీలకం అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ నెల 15 నుండి 24వ తేదీ లోపు బీ.ఎల్.ఏలు,బీ.ఎల్.ఓలకు ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై ఆయా



ప్రాంతాల వారీగా శిక్షణా తరగతులను సైతం నిర్వహించాల్సి ఉందన్నారు.అంతేకాకుండా ఓటరు జాబితా విషయమై ఏవైనా అభ్యంతరాలు ఉంటే,కేవలం బీ.ఎల్.ఏలు మాత్రమే వాటిని తెలియజేయాల్సి ఉంటుందని,వారి నుండి వచ్చే క్లెయిములు,అభ్యంతరాలను మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని తక్షణమే బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకుని,నిర్ణీత ఫార్మాట్ లో వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ చేపడతారని తెలిపారు.ఈ సందర్భంగా ఓటరు పేరుతో ముద్రితమై ఉండి,క్యూఆర్ కోడ్ కలిగిన ఎన్యుమరేషన్ ఫారంలను అందజేస్తారని,ప్రతి ఓటరు తప్పనిసరిగా ఆ ఫారంలో వివరాలను పూరించి తిరిగి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలని కోరారు.ఈ విషయంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఎస్.ఐ.ఆర్ కోసం ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలు,సూపర్వైజర్లకు ప్రజలు సహకరించేలా చూడాలని అన్నారు. బీ.ఎల్.ఓలు పక్కాగా ప్రతి ఇంటిని తప్పనిసరి సందర్శించేలా ఆన్ లైన్ యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

ఇళ్ళ సందర్శన విషయంలో బీ.ఎల్.ఓలకు బీ.ఎల్.ఓలు సహకరించేలా చూడాలన్నారు.అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ బీ.ఎల్.ఓల నుండి ఓ.టీ.పీలు తీసుకుని బీ.ఎల్.ఏలు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టకూడదని,ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని,ఇలా చేసినందుకు సంబంధిత బీ.ఎల్.ఓ,బీ.ఎల్.ఏలు శిక్షార్హులు అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు.కాగా ఎస్.ఐ.ఆర్ షెడ్యూల్ ప్రకారం జూలై 24న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని,జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురిస్తామని వివరించారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై క్లెయిమ్‌లు,అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు.నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అభ్యంతరాలు తెలియజేయవచ్చని,అక్కడ సంతృప్తి చెందని పక్షంలో పక్షం రోజుల అనంతరం జిల్లా ఎన్నికల అధికారికి అభ్యంతరాలు తెలుపవచ్చని సూచించారు.దాఖలైన అభ్యంతరాలు,క్లెయిములను సెప్టెంబర్ 28 వరకు పరిష్కారం చేస్తామని తెలిపారు.అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల తనిఖీ నిర్వహించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05 :షాద్‌నగర్: నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి. స్వప్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ పరిధిలోని పలు ప్రైవేటు పాఠశాలల బస్సులను అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్లు, అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులను రవాణా చేసే వాహనాలు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్వప్న హెచ్చరించారు. పాఠశాలల యాజమాన్యాలు బస్సుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వం నిర్దేశించిన రవాణా భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యమని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ది సిటిజెన్ కౌన్సిల్



రాజేంద్రనగర్,జూన్ 5(నేటి శుభోదయ):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది సిటిజెన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీ నుండి వైయస్సార్ కాలనీకి వెళ్లే 60 ఫీట్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వి.ఎల్. సుభద్రా దేవి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి కాలనీలో ఉన్న ఓపెన్ స్పేస్‌లు,పార్కుల స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ది సిటిజెన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు ధూళిపాళ సీతారాం,అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు,జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్,ఈసీ సభ్యులు,కాలనీ ప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ది సిటిజెన్ కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి,భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## కిస్మత్‌పూర్ పరిధిలో రూ.48 లక్షలతో నీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,జూన్ 5(నేటి శుభోదయ):కిస్మత్‌పూర్ సెక్షన్ పరిధిలోని శివాలయ టెంపుల్ నుండి హిమగిరి నగర్ రోడ్ నెం.07 వరకు త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నూతన పైప్‌లైన్ పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన వేశారు.ఇకనుండి ఈ ప్రాంతంలో మంచినీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు నిరంతరం నాణ్యమైన నీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం లక్ష్మి,డీజీఎం జవహర్ అలీ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు "అమ్మ పేరు"తో మొక్కను నాటండి

**జీజీహెచ్ లో మొక్కలు నాటిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్....**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు.ప్రధానిగా మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మొక్కలు నాటడం అంటే రాబోయే తరాలకు ఇచ్చే గొప్ప ఆస్తి అని చెప్పారు.మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ పుష్టిగా లభిస్తుంది అన్నారు.పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని గుర్తు చేశారు.మిషన్ లైఫ్ పేరుతో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం,నీటి సంరక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం విరివిగా కొనసాగుతుందన్నారు.ప్రధాని మోదీ ఇటీవల ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పటికే అనేకమంది మోదీ పిలుపును పాటిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగమోహన్,బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,బంటు ప్రీతి ప్రవీణ్,జ్యోతి మురళి,డాక్టర్ హరీష్ స్వామి,డాక్టర్ రాఘవేంద్ర చిద్రావార్,నాయకులు మాయావార్ కృష్ణ,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూములను రక్షించకుంటే మిగిలేది బూడిదే

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**స్వామినాథన్ కమిటీ సూచనలు విస్మరణ**

**ధరణితోనే దరిద్రం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05 :షాద్‌నగర్: రియల్ ఎస్టేట్ వ్యాపారాల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములను ఆక్రమించి రైతులను రోడ్డున పడేస్తున్నారని, ఇప్పుడు ప్రభుత్వ భూములు, పేదలకు పంపిణీ చేసిన భూములపై కూడా కన్నేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1946-51 మధ్య అమల్లోకి వచ్చిన రక్షిత కౌలుదారు చట్టం, ఆర్ఓఆర్ వ్యవస్థ ద్వారా రైతుల హక్కులు కాపాడబడ్డాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం భూదానోద్యమం నేపథ్యంలో ప్రభుత్వం స్వీకరించిన భూములను నిరుపేదలకు పంపిణీ చేసిందని, ప్రస్తుతం అలాంటి భూములను కూడా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సైతం తన భూమిని పేదల కోసం దానం చేశారని పేర్కొన్నారు.

### స్వామినాథన్ కమిటీ సూచనలు విస్మరణ

2005లో స్వామినాథన్ కమిటీ సమర్పించిన నివేదికలో భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు భూములు కేటాయించాలని, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిందన్నారు. పేదలకు ఇచ్చిన భూములను కొనుగోలు చేయకుండా, వ్యవసాయం చేయని వారు వ్యవసాయ భూములు కొనకుండా నియంత్రిస్తే రైతాంగం బలోపేతం అవుతుందని కమిటీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.

షాద్‌నగర్ నియోజకవర్గంలోనే సుమారు 40 శాతం మంది రైతులు తమ భూములను విక్రయించుకున్నారని, ఎలికట్ట పరిధిలో పేదలకు కేటాయించిన గైర్హాన్ భూములు కూడా పెద్దఎత్తున చేతులు మారాయని ఆరోపించారు.

### ధరణితోనే దరిద్రం

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి విధానం కారణంగా లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని బక్కని నర్సింహులు ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూములు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు, కంపెనీల పేరుతో పేదల భూములను స్వాధీనం చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.

### కాల్వలు, చెరువులు కూడా మాయమవుతున్నాయి

భూములతో పాటు జలవనరులైన కాల్వలు, చెరువులు, కుంటలు, బండ్లబాటలు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వనరులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, పేదల భూములు, జలవనరుల పరిరక్షణపై ప్రభుత్వం పట్టు బిగించి కఠిన చర్యలు తీసుకోవాలని బక్కని నర్సింహులు కోరారు..

## సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీకాంత్ రెడ్డి
# బినామీ లావాదేవీలు చట్ట విరుద్ధం.
ఏడేళ్ల శిక్ష తప్పదు అదనపు ఐటి కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి




సికింద్రాబాద్, జూన్ 5 ( నేటి శుభోదయ ): బినామీ లావాదేవీలు చేయడం చట్టవిరుద్ధమని. అలాంటి ఆస్తులను ఎలాంటి నష్టపరిహారం లేకుండా కేంద్ర ప్రభుత్వం జప్తు చేస్తుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అదనపు ఆదాయపు పన్నుల కమిషనర్ వై.శ్రీకాంత్రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని ఓ హోటల్లో తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలో బినామీ చట్టం పాటించడం దర్యాప్తు & తీర్పు అనే అంశంపై సదస్సు జరిగింది. చార్టెడ్ అకౌంటెంట్ సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... 2016లో మోదీ ప్రభుత్వం బినామీ ఆస్తి లావాదేవీల నిషేధ సవరణ చట్టం 2016గా తీసుకొచ్చిందని తెలిపారు. నల్లధనాన్ని వ్యతిరేకంగా కేంద్రం చేస్తున్న పోరాటంలో ఈ చట్టంలో పాటు నల్లధనం వెల్లడించని విదేశీ ఆదాయం, ఆస్తుల పన్ను విధింపు చట్టం, 2015 మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడితే వాస్తవ యజమాని, బినామీదారు ఇద్దరికీ ఏడేళ్ల వరకు కఠిన జైలు శిక్షతో పాటు బినామీ ఆస్తి మార్కెట్ విలువలో 25% వరకు జరిమానా విధిస్తారని స్పష్టం చేశారు. బినామీ ఆస్తులను తిరిగి పొందేందుకు అసలు యజమానులు కోర్టులో దావాలు కూడా వేయలేరని తెలిపారు. పౌరులు పన్నులు సకాలంలో చెల్లించాలని బినామీ ఆస్తిని స్వచ్ఛందంగా బహిర్గతం చేయాలని లేకుంటే సర్వం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అసోసియేషన్ అధ్యక్షులు సీఏ చంద్ర శేఖర్ వేముల మాట్లాడుతూ... బినామీ లావాదేవీలను అరికట్టేందుకు చార్టెడ్ అకౌంటెంట్లు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఆస్తి పత్రాల ఆడిట్లో అసాధారణ విషయాలను గుర్తిస్తే వెంటనే పన్ను అధికారులను అప్రమత్తం చేస్తామన్నారు. కుటుంబ సభ్యుల మధ్య తెలియకుండానే కొన్ని బినామీ లావాదేవీలు జరిగే అవకాశం ఉందని, అన్ని ఆర్థిక లావాదేవీలకు ఆడిటర్ల సలహా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. సదస్సులో అసోసియేషన్ కార్యదర్శి అశిష్ జోషి, కోశాధికారి సోమేశ్వర్ నెమ్మని, సలహాదారు. రామ్ దేవ్ బులాదా, కాంపిటీషన్ కమిటీ చైర్మన్ అమృత్ కుమార్ కోటా, ఉపాధ్యక్షులు పి.వి. నారాయణ రావు, మాజీ అధ్యక్షులు హితేష్ జైన్, పూర్ణచంద్ర రావు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రమణ రెడ్డి, ప్రవళిక వేముల, ప్రకాశ్ హోడా, వెంకట్రామ్, శైలేంద్ర శర్మ, లీల కృష్ణ మోహన్, ఎన్ని. దారి, అజయ్ వాల్వే, దహిమా తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో
## కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు



రాజేంద్రనగర్,జూన్05(నేటి శుభోదయ):ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు నరేంద్ర మోదీ పిలుపు మేరకు కన్వత్తి పేరు మీద ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీధర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పి రవీందర్,లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జోరజ యాదవ్,డివిజన్ కార్యదర్శి కే శశిధర్,యువమోర్చా కార్యదర్శి అరుణ్ కుమార్,సూరి,మల్లేష్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ శ్రీధర్ మాట్లాడుతూ..పర్యావరణను పరిరక్షించుకోవాలి కాలుష్యాన్ని నివారించాలి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు మన తల్లి పేరు పైన ఒక మొక్క నాటాలి దాన్ని కాపాడాలి,ప్రజలకు ప్రాణవాయువు ఇచ్చే ప్రయత్నం చేసి కాలుష్యాన్ని నివారించాలని కోరారు.

## ఈనెల 10న ముఖ్యమంత్రి రాక
## - పలు అభివృద్ధి పనులకు శ్రీకారం కే ఎల్ ఆర్
ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్సిటీల ప్రారంభోత్సవం



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఈనెల 10న సాయంత్రం 4 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలో, ఎఫ్సిడిఏ స్కిల్ యూనివర్సిటీ భవనాలను ప్రారంభించనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీర్ఖాన్ పేటలో ఆధునిక సాంకేతిక హంగులతో నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్ సి డి ఎ), స్కిల్ యూనివర్సిటీ భవనాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. కావున కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. రంది తదితరంది - భవిష్యత్ నగరాన్ని వీక్షిద్దాం. కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం తుక్కుగూడ - మహేశ్వరం నియోజకవర్గం.

## మా పాలమూరు ముద్దుబిడ్డ "రేవంతన్న"
సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సీఎం దృష్టికి..
జడ్చర్ల సభకు ఫ్లకార్డులతో భారీగా తరలిన కొత్తూరు మండల ప్రజలు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్దాపూర్ వద్ద ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొత్తూరు మండల ప్రజలు నాయకులు, గ్రామస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్గానం శేఖర్ రెడ్డి.. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసీ అధ్యక్షులు అంబటి ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జడ్చర్లలో జరుగుతున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఫ్లకార్డులతో తరలివెళ్లారు.సిద్దాపూర్ వద్ద డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే పర్యావరణ కాలుష్యం పెరుగుతుందతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పాటు పరిసర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సభ ప్రాంగణంలో నిరసన సందేశాలతో కూడిన ఫ్లకార్డులు ప్రదర్శనకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి స్వయంగా వినతిపత్రం అందజేసి గ్రామస్తుల అభ్యంతరాలను వివరించనున్నట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్దాపూర్ వద్ద డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, నాయకులు కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ
## నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి
షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
షాద్నగర్లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ సన్నహాక సమావేశం.
పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జూన్ 05 : బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరిని కలిసి సభ్యత్వ నమోదు చేపట్టాలని పేర్కొన్నారు. మండల స్థాయి సమన్వయ కర్తలు బూత్ స్థాయి అధ్యక్షులతో కోఆర్డినేట్ చేసుకొని సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటుందని ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఆయన ఆయన కోరారు.

## రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు
# ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ
ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు.
జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే



రాజేంద్రనగర్,జూన్05(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డీఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలల్లో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డీఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం గురువారం తీసుకెళ్లటంతో ఈ మేరకు జిల్లా విద్యాధికారి శుక్రవారం నాడు ఉత్తర్వులు ఇచ్చారు.ఉత్తర్వు కాపీలను డి ఈ ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,డి ఈ ఓ వెంకటేశ్వర్లుకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆదేశాలు అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.ఈ మేరకు ఆయా మండలాల ఎంఈఓ లకు కూడా సూచిస్తామని,ఉత్తర్వు కాపీలను పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారూటీ రవి,జర్నలిస్ట్ నేతలు కరుణాకర్,భాస్కర్,భార్గవ్,శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ విలువల పెంపుతో రైతులు, మధ్యతరగతిపై భారం
షాద్ నగర్ బీజేపీ నేతల ఆగ్రహం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05 :తెలంగాణ ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ వెల్యుయేషన్ ధరలను భారీగా పెంచడంతో రైతులు, మధ్యతరగతి ప్రజలు, భూమి కొనుగోలుదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని షాద్నగర్ బీజేపీ ఇంచార్జ్ అందె బాబయ్య, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కక్కునూరి వెంకటేష్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త రిజిస్ట్రేషన్ వెల్యుయేషన్ విధానంతో భూముల విలువలు సుమారు 50 నుంచి 60 శాతం వరకు పెరిగాయని వారు పేర్కొన్నారు. ఫరూక్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారిని కలుసుకొని పెరిగిన చార్జీల ధరలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ పరిధిలోని షాద్‌నగర్ ప్రాంతంలో భూమి కొనుగోలు చేయాలంటే ఎకరానికి కనీసం రూ.10 లక్షల రిజిస్ట్రేషన్ విలువ నిర్ణయించగా, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సమీప ప్రాంతాల్లో ఎకరానికి రూ.15.50 లక్షల వరకు వెల్యుయేషన్ నిర్ణయించడం రైతులు, చిన్న పెట్టుబడిదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడం కోసం ప్రజలపై అదనపు భారం మోపడం సమంజసం కాదని వారు అన్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన అందె బాబయ్య, వెంకటేష్ గుప్తా అక్కడి అధికారులతో సమావేశమై పెరిగిన రిజిస్ట్రేషన్ విలువలు, అమలు విధానంపై వివరాలు సేకరించారు. రిజిస్ట్రేషన్ విలువల పెంపు కారణంగా భూముల కొనుగోలు, అమ్మకాలు మందగించే ప్రమాదం ఉందని, సాధారణ ప్రజలకు ఇల్లు లేదా స్థలం కొనుగోలు చేయడం మరింత భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెంచిన రిజిస్ట్రేషన్ వెల్యుయేషన్ చార్జీలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## నిజామాబాద్ జీజీహెచ్ లో
# తొలి పీటీసీఏ(స్టెంట్)ప్రక్రియ విజయవంతం
ప్లాస్టిక్ సర్జరీ విభాగంలోనూ తొలి పునర్నిర్మాణ శస్త్రచికిత్సల విజయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)నిజామాబాద్‌లో అత్యాధునిక వైద్య సేవలు మరో కీలక మైలురాయిని చేరుకున్నాయి. కార్డియాలజీ,ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో తొలిసారిగా నిర్వహించిన క్లిష్టమైన వైద్య,శస్త్రచికిత్సా ప్రక్రియలు విజయవంతమైౖ ఆసుపత్రి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయి.బురాణ్(65) గత మంగళవారం రాత్రి 10 గంటలకు తీవ్రమైన ఛాతినొప్పితో జీజీహెచ్‌కు వచ్చారు.వైద్యులు పరీక్షించి ఆయనకు అక్యూట్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించారు.వెంటనే కార్డియాలజీ బృందం థ్రాంబోలైసిస్ చేసి రోగిని స్థిరీకరించింది.తదుపరి గురువారం నిర్వహించిన యాంజియోగ్రామ్‌లో రైట్ కరోనరీ ఆర్టరీలో తీవ్రమైన బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించారు.అనంతరం కార్డియాలజీ విభాగ వైద్యులు డా.సందీప్,డా.గోపీకృష్ణ,డా.రవికిరణ్‌ల బృందం విజయవంతంగా పీటీసీఏ,స్టెంట్ అమరిక నిర్వహించింది.ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.జీజీహెచ్‌లోని క్యాథ్‌ల్యాబ్‌లో మే 16న తొలి యాంజియోగ్రామ్ నిర్వహించగా,కేవలం 20 రోజుల వ్యవధిలోనే తొలి పీటీసీఏ(స్టెంట్)ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం ఆసుపత్రి చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి.వి.నాగమోహన్,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.రాముల కార్డియాలజీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లు అందిస్తున్న సహకారం వల్లే ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని వారు తెలిపారు.అదేవిధంగా జనరల్ సర్జరీ విభాగాధిపతి డా.విజయ్ కుమార్ నాయకత్వాన్ని,ప్లాస్టిక్ సర్జన్ డా.శివాని సేవలను కూడా వారు ప్రశంసించారు.గాంధారి మండలానికి చెందిన లక్ష్మన్న అనే మహిళకు ముఖంపై ఏర్పడిన బేసల్ సెల్ కార్సినోమా వ్యాధికి సంబంధించి అత్యంత క్లిష్టమైన మస్తిష్క వీక్ రొటేషన్ ఫ్లాప్ రీకన్‌స్ట్రక్షన్ శస్త్రచికిత్సను డా.శివాని విజయవంతంగా నిర్వహించారు.ఇది జీజీహెచ్‌లో ప్లాస్టిక్ సర్జరీ విభాగం చేపట్టిన తొలి ప్రధాన పునర్నిర్మాణ శస్త్రచికిత్సగా నిలిచింది.అలాగే మమత అనే మహిళకు కుడి కాలులో దీర్ఘకాలంగా మానని గాయానికి స్కిన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపరిచారు.జీజీహెచ్ నిజామాబాద్‌లో కార్డియాలజీ,ప్లాస్టిక్ సర్జరీ,జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతోందని అధికారులు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన,సకాలంలో,అత్యాధునిక వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది.

## జడ్చర్ల సభకు విజృంభించిన "వీర్లపల్లి సేన"
సీఎం రేవంత్ రెడ్డి సభలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్ స్పెషల్ అట్రాక్షన్" షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు మహిళలు, యువత, కార్యకర్తలతో కాంగ్రెస్ మయమైన జడ్చర్ల రహదారులు వీర్లపల్లి శంకర్ పిలుపుకు భారీ స్పందన.. సభ విజయవంతానికి శ్రమించిన శ్రేణులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05:జడ్చర్లలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించిన భారీ బహిరంగ సభకు షాద్‌నగర్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివెళ్లారు. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో ఫరూక్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, చౌదరిగూడ, కొందుర్గు మండలాలతో పాటు షాద్‌నగర్, కొత్తూరు మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాల నుంచి వేలాదిమంది కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునకు విశేష స్పందన లభించడంతో జడ్చర్లకు వెళ్లే మార్గాలన్నీ కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో కళకళలాడాయి. మహిళలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడంతో సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో పాల్గొనగా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సీఎం పర్యటనలో వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, మదలాపూర్ బాల్ రాజు గౌడ్ వివిధ మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దాపూర్ శేఖర్ రెడ్డి మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ పాలన విజయోత్సవాలు
ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు!
ప్రకృతిని రక్షిస్తే..ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుంది



రాజేంద్రనగర్,జూన్05(నేటి శుభోదయ):కాటేదాన్ డివిజన్ బృందావన్ కాలనీలో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు గోర పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఉద్యమం,తమ తల్లిని గౌరవించటానికి ఒక మొక్కను నాటమని పౌరులను ప్రోత్సహిస్తుంది ప్రకృతిని కూడా మన తల్లిని చూసుకున్నంత ప్రేమ,శ్రద్ధతో చూసుకోవాలి ఈ భావన ప్రోత్సహిస్తుంది అని ప్రతి ఒక్కరి ఏ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తమ వంతు బాధ్యతగా చేపట్టాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల భాస్కర్,సంతుగౌడ్,బొమ్మరాజు,నరసింహ,శ్రీకాంత్ రెడ్డి,రమణ,రమేష్ రెడ్డి,శేఖర్,మజార్,కిరణ్,రాజ్ స్వామి,రామారావు,శంకర్ రెడ్డి,సానిటేషన్ సూపర్వైజర్,సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

చింతూరు, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎండి జవాహర్ ఖాన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలుష్య కారక వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిల్, ఈ-సైకిల్ ఉపయోగించాలని పిలుపు మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ ఆదేశాలతో నిమ్మలగూడెం పార్టీ క్యాంప్ కార్యాలయం నుండి రేషన్ షాప్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్, ఈ-సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం రేషన్ షాప్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల అధ్యక్షులు ఎం.డి. జవహర్ ఖాన్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓ పిళ్ళనేని నరసింహారావు, కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సత్యనారాయణ, కో క్లస్టర్ సోడె రామారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ సోడే శ్రీను తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
"మా కే నామ్ ఏక్ పేడ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 05:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "మా కే నామ్ ఏక్ పేడ్" కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని ఆయన కోరారు. పచ్చని ప్రకృతి దేశ ప్రగతికి పునాది అని, పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి వృక్షారోపణే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేడు నాటిన ఒక మొక్క భావితరాలకు భద్రమైన భవిష్యత్తును అందిస్తుందని పేర్కొంటూ, గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు."మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం""పచ్చని తెలంగాణ -- పచ్చని భారత్ నిర్మాణానికి కృషి చేద్దాం" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు..

## ప్రజా సభ విజయానికి ఉత్సాహంగా బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



కేశంపేట, నేటి శుభోదయ:జడ్చర్లలో నిర్వహించనున్న ప్రజా సభకు కేశంపేట మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా తరలివెళ్లారు. సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రజాహిత నిర్ణయాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికగా జడ్చర్ల ప్రజా సభ నిలవనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఈ సభ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వాహనాల్లో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లడం సభపై ఉన్న ఆసక్తి, కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు."ప్రజా సభ విజయమే లక్ష్యం -- జడ్చర్ల బాట పట్టిన కేశంపేట కాంగ్రెస్ శ్రేణులు" అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఉత్సాహంగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



చింతూరు, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలుష్య కారక వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిల్, ఈ-సైకిల్ ఉపయోగించాలని పిలుపు మేరకు యం ఎల్ ఏ మిర్యాల శిరీష భాస్కర్ ఆదేశాలతో నిమ్మలగూడెం పార్టీ క్యాంప్ కార్యాలయం నుండి రేషన్ షాప్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్, ఈ-సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



అనంతరం రేషన్ షాప్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్, క్లస్టర్ ఇన్చార్జ్ ఓ బిక్షనేని నరసింహారావు, కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు, కో క్లస్టర్ పోదిరి రామారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ సోడే శ్రీను తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గ్రేవ్ క్రైమ్ కేసుల దర్యాప్తుపై సి.ఐలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి,నిందితుల అరెస్టులు,పెండింగ్ కేసుల స్థితిగతులు,ఛార్జ్‌షీట్ల దాఖలు,కోర్టు విచారణలపై శుక్రవారం పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్(సి.ఐ)లతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన హత్య,హత్యాయత్నం,దోపిడీ,చోరీ,మహిళలు,చిన్నారులపై నేరాలు,పోక్సో,మోసం,అపహరణ తదితర గ్రేవ్ క్రైమ్ కేసులను ఒక్కొక్కటిగా సమీక్షించారు.దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను చట్టం ముందు నిలబెట్టాలని అధికారులను ఆదేశించారు.కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజ్,కాల్ డేటా విశ్లేషణ,ఫోరెన్సిక్ సాక్ష్యాలు,ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ప్రతి కేసులో సాక్ష్యాధారాలను పటిష్టంగా సేకరించడం ద్వారా కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించిన కేసులను అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేయాలని,బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.అలాగే పెండింగ్ వారెంట్లు,పెండింగ్ సమన్ల అమలు వేగవంతం చేయడంతో పాటు పరారీలో ఉన్న నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని సూచించారు.నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని,హాట్‌స్పాట్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు,నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ప్రజలకు సత్వర న్యాయం అందించడం,నేరాల నియంత్రణ,ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని సూచించారు. ఈ సమావేశంలో నిజామాబాద్,ఆర్మూర్,బోధన్,ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,మల్లేష్,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య, సీఐలు,ఎస్.హెచ్.ఓ లు,ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సహకారంతో చింతకుంటపల్లిలో హరిత కార్యక్రమం




కేశంపేట, నేటి శుభోదయ:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో చింతకుంటపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మై భారత్ రంగారెడ్డి జిల్లా సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మురళి, యూత్ అసోసియేషన్ సభ్యులు కుమ్మరి రాజు, కొండల్ రెడ్డి, చరణ్, మల్లేష్ యాదవ్, మధు, శ్రీకాంత్, మై భారత్ ప్రతినిధి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడండి:జిల్లా జడ్జి అపర్ణదేవి



రాజేంద్రనగర్,జూన్05(నేటి శుభోదయ):నేడు నాటిన చెట్లు రేపటి భావి భారత పౌరులకు ప్రాణవాయుని అందించి జీవకోటికి ఆధారమైన చెట్లను రక్షించడం మనందరి బాధ్యత అని రాజేంద్రనగర్ జిల్లా కోర్టు జడ్జి అపర్ణాదేవి తెలిపారు.శుక్రవారంరాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.దీనిని పురస్కరించుకొని వివిధ రకాల మొక్కలు నాటి అందరికీ ఆదర్శవంతంగా నిలవడం ఎంతో గొప్ప విషయం అని తోటి న్యాయవాదులు కొనియాడారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రజలందరు తల ఒక మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్జిలు శ్రీనివాస్,సుచరిత,నర్మద,నరేష్,ఉదయ్ నాయక్,రత్నకుమారి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి,కార్యదర్శి నరసకార్యదర్శి అనితా రాణి,కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి,ఆషమ్ అలి,సునీత,నరేష్ గౌడ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

### మాన్సూన్ సీజన్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా విధులు నిర్వహించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :శుక్రవారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాబోయే రోజులలో మాన్సూన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు,ఆకస్మిక వరదలు,చెరువులు,వాగులు పొంగిపొర్లడం,రహదారులు దెబ్బతినడం,చెట్లు,విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీస్ శాఖ చేపట్టాల్సిన ముందస్తు చర్యలు,అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధానంపై పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కమిషనరేట్ పరిధిలోని అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు,ప్రమాదకర వంతెనలు,వాగులు,చెరువులు,కాలువలు,జలాశయాలు,పురాతన ఇండ్లు విరిగిపడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భారీ వర్షాలు కురిసే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు,అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు.రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని,వరద నీటిలో ప్రజలు,వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని,లైఫ్ జాకెట్లు,రోపులు,టార్చ్‌లైట్లు,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్,కమ్యూనికేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో జిల్లా యంత్రాంగం,రెవెన్యూ,మున్సిపల్,అగ్నిమాపక,వైద్య,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు,భద్రతా సూచనలు అందించాలని,తప్పుడు ప్రచారాలు,వదంతులను వెంటనే ఖండిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని,అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నిజామాబాదు,ఆర్మూర్,బోధన్,ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,మల్లేష్,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య,పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ వీరయ్య,సీఐలు,ఎస్.హెచ్.ఓ లు,ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 500 మంది పోలీసుల మెరుపు దాడి..

### ఉలిక్కిపడ్డ స్పా సెంటర్ల నిర్వాహకులు




హైదరాబాద్,జూన్05(నేటి శుభోదయ):నగరంలో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పలు స్పా సెంటర్లపై పోలీస్ బృందాలు శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించాయి.దాదాపు 500 మంది పోలీసులు..బృందాలుగా ఏర్పడి 113 స్పా సెంటర్లపై ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించాయి.ఈ సందర్భంగా పలు స్పా సెంటర్లలో అక్రమాలతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు.కస్టమర్లకు సంబంధించిన డేటా రిజిస్టర్‌ను సైతం స్పా సెంటర్ నిర్వాహకులు మెయింటెయిన్ చేయడం లేదని గుర్తించారు.అలాగే స్పా సెంటర్లకు రెంటుకు ఇస్తున్న ఓనర్లను కూడా ఈ సందర్భంగా పోలీసులు విచారించారు.స్పా సెంటర్ల నుంచి రెంట్ తీసుకోవడం తప్ప..అందులో ఏం జరుగుతుందో కూడా ఓనర్లు పట్టించుకోవడం లేదని పోలీసుల విచారణలో బహిర్గతమైంది.కొన్ని స్పా సెంటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించి కూడా..ఇంటి ఓనర్లు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పోలీసులు గుర్తించారు.నగరంలోని స్పా సెంటర్ల భారీగా ఉన్నాయి.వీటిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ అడపాదడపా పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి.దీంతో ఆయా ఫిర్యాదుల మేరకు పోలీసులు దాడులు చేస్తున్నారు.ఈ సందర్భంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కానీ నగరంలో ఒకే సారి భారీగా స్పా సెంటర్లపై పోలీసులు ఏకకాలంలో దాడులు చేయడం ఇదే ప్రథమం అనే చర్చ నడుస్తుంది.అలాగే స్పా సెంటర్ల నిర్వహణ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని..పోలీస్ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.స్పా ముసుగులో అసాంఘిక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా..వీటికి అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## తె.యులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా"మొక్కల పంపిణీ"కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ విశ్వవిద్యాలయంలో జోయాలుక్కాస్ జ్యువెలర్స్,నిజామాబాదు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ డసైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'మొక్కల వంపిణి' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య జి.రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటలని,ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మొక్కలను అందజేశారు.లక్కీ డ్రా ద్వారా ఇద్దరు విజేతలకు ప్రత్యేక బహుమతులు కూడా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జోయాలుకాస్ మార్కెటింగ్ అధికారి మదన్,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.అబ్దుల్ హలీం ఖాన్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లారం అడవిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్,ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది.కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి,స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులు,స్థానిక సంఘాల సమన్వయంతో మల్లారం అడవిలో ఈ కార్యక్రమం జరిగింది.మల్లారం,గాంధీనగర్ గ్రామ సర్పంచులు,వివిధ శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ,అటవీకరణ,సహజ వనరుల రక్షణ యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.వీరు అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి,పచ్చని,ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం వాటిని రక్షించి,పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు.భవిష్యత్ తరాలకు సుస్థిర అభివృద్ధి,పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడానికి,మొక్కలు నాటడం,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి

### :జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా,జూన్05(నేటి శుభోదయ):ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డితో కలిసి ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి గణన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) వివరాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల ముసాయిదా జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.హేతుబద్ధీకరించిన ముసాయిదా ఓటరు జాబితాను జూలై 31న ప్రచురించనున్నట్లు తెలిపారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు,ఫిర్యాదులు స్వీకరించి, సెప్టెంబర్ 28లోపు వాటిని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు.అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని,ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్ర పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.ఒక వ్యక్తికి ఒకే ఓటరు గుర్తింపు కార్డు ఉండాలని,ఒకటి కంటే ఎక్కువ కార్డులు కలిగి ఉన్నవారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు.



నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మరణించిన వ్యక్తుల పేర్లు తుది జాబితాలో ఉండకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,నిర్లక్ష్యం వహించిన బీఎల్‌వోలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు,రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.చిరునామా మార్పులు,వివరాల సవరణలు,కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.అక్టోబర్ 1,2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఇంటింటి గణన సందర్భంగా ఫారం-6,డిక్లరేషన్ ఫారం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్లు వివరాల పరిశీలన,ఫారాల పూరణకు టోల్ ఫ్రీ నంబర్ 1950, ఓటర్ పోర్టల్,ఈసీఐనెట్ యాప్ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి బూత్ స్థాయి అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు సరిత,జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్లు,ఎన్నికల విభాగం అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూమికోసం గిరిజన మహిళపై హత్యాయత్నం

### - రెండు వందల పామ్ ఆయిల్ మొక్కలు కోసం ధ్వంసం

### - కులం పేరుతో దుషి స్తూ మేరమ్మ యాడి గుడి కూల్చివేశారని ఆరోపణలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్ టి (లంబాడ) సామాజిక వర్గానికి చెందిన ఎస్టీ అందులో మహిళ అని కూడా చూడకుండా ఆమె పై దాడి చేసిన సంఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం లో తీవ్ర సంచలనంగా మారింది. కోర్టు ఆదేశాలు, పోలీసు రక్షణ ఉత్తర్వులు అమల్లో ఉండగానే భూమిలోకి అక్రమంగా ప్రవేశించటమే కాకుండా యజమానిపై దాడి చేసి పామ్ ఆయిల్ తోటలోని సుమారు రెండు వందల ఫామ్ అయిల్ మొక్కలను ధ్వంసం చేయడంతో పాటు గిరిజనుల ఆరాధ్య దైవమైన మేరమ్మ యాడి గుడిని కూల్చివేశారని బాధితురాలు బానోత్ లక్ష్మి ఆరోపించారు. బాధితురాలి కథనం ప్రకారం, హైకోర్టు, భద్రాచలం మొబైల్ కోర్టు జారీ చేసిన పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ అమల్లో ఉన్నప్పటికీ, కొందరు వ్యక్తులు



బలవంతంగా భూమిలోకి ప్రవేశించి దాడికి పాల్పడ్డారు. గిరి వికాస్ పథకం కింద సాగుచేస్తున్న రెండు వందల పామ్ ఆయిల్ మొక్కలను పీకి వేయడంతో రూ.6 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. అంతే కాకుండా, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసి సాక్ష్యాలను మాయం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటనలో గిరిజనుల కులదైవమైన మేరమ్మ యాడి గుడి, విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తనపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని, వీడియో తీస్తున్న మొబైల్ ఫోన్‌తో పాటు



ఒంటిపై ఉన్న సుమారు రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలను లాక్కున్నారని ఆరోపించారు. అంతేకాకుండా "గిరిజన దానివి నీకెందుకు భూమి" అంటూ కులం పేరుతో దూషించారని వాపోయారు. దాదాపుగా 15 లక్షల పైగా నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయారు. దీనిపై పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ చేసి కులంతో దూషిస్తూ ఎస్టీ మహిళను చూడకుండా దాడి చేసి హత్యయత్నానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని పోలీసులను వేడుకున్నారు. ఇదిలా ఉండగా దాడి విషయాన్ని తెలుసుకున్న గిరిజన సంఘాలు దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ దాడి విషయాన్ని జిల్లా ఎస్పీ తో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 05 నేటి శుభోదయ ::శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలభవన్ నందు జిల్లా విద్యాశాఖ,జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ....పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని,విద్యార్థులు తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని అలాగే గాలి నీరు నేల మొదలగు అంశాలను పరిరక్షించుకుంటూ కాలుష్య రహిత వాతావరణాన్ని తయారు చేసుకోవడంలో భాగస్వాములు కావాలని పర్యావరణ అంశంలో ఏ చిన్న పని అయిన దాని ఫలితాలు అద్భుతంగా ఉంటాయని తెలియజేసినారు.ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని,వివిధ పర్యావరణ అంశాలపై ప్రదర్శించిన పోస్టర్లతో కూడిన స్టాళ్లను ఓపెన్ చేసినారు.ఆవరణలో మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొల్యూషన్



కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మానస,జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్,ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్,టి పిఆర్టియు బాధ్యులు కృపాల్ సింగ్,వెంకటేశ్వర్లు,వరలక్ష్మి,స్థానిక బాల భవన్ స్టాఫ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గ దర్శకులుగా వ్యవహరించాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05,( నేటి శుభోదయ),జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల అమలు, ఉపాధి కల్పన కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. పరిశ్రమల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం వైటీసీ, పాలిటెక్నిక్ మరియు ఇతర సాంకేతిక విద్యా కోర్సులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో



నూతన కోర్సుల వివరాలతో కూడిన కరపత్రాలను అందుబాటులో ఉంచి విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.సమావేశంలో భాగంగా టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మొత్తం 50 దరఖాస్తులు అందగా, వాటిలో 39 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక దరఖాస్తు తిరస్కరించగా, మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సేవా రంగ సంస్థలకు పెట్టుబడి రాయితీ పథకం అమలు, దరఖాస్తుల స్థితిగతులపై కూడా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (మీఎస్‌ఎమ్‌ఈ) స్థాపనకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్లస్టర్ అభివృద్ధి, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ మేళాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.పరిశ్రమల సంఖ్యను పెంచి జిల్లాను పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.సమావేశంలో డేవిడ్ రాజు ఏపీఓ జనరల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంగామ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏఎంసీ కార్యదర్శి బదిలీ పై అన్ని అనుమానులే....

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బదిలీ కి సంబంధించిన విషయంలో అనేక ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ స్థానంలో జాయినింగ్ ఆర్డర్స్ తీసుకుని వచ్చిన మరో సెక్రటరీనీ జాయిన్ కాకుండా తిప్పి పంపిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అదే స్థానంలో ప్రస్తుత సెక్రటరీనీ ఆరు నెలల పాటు కొనసాగిస్తూ పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అనేక అనుమానాలకు తావు ఇస్తోంది. ప్రస్తుత సెక్రటరీకి ఇప్పటికీ అయిదుసార్లు పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు వెనుక ఏవరీ హస్తం ఉందో ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. అయిదుసార్లు పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వడంపై విస్మయం వ్యక్తం చేస్తున్న మార్కెట్ కమిటీ వర్గాలు, ఉన్నతాధికారులకు సైతం అంతుపట్టని విషయం గా మారుతోంది. ఐదుసార్లు పొడిగింపు ఉత్తర్వుల వెనుక ఉన్న మతలబు ఏమిటనేది అంతుపట్టని విషయం అని చెప్పక తప్పదు. నిత్యం అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న వివాదాస్పదంగా మారిన సెక్రటరీనీ వెనుకేసుకుని వస్తున్న అధికార పార్టీ నాయకులు ఎవరు అనే అంశంపై ఇప్పుడు ఖమ్మం జిల్లాలో పెద్ద హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ పొడిగింపు ఉత్తర్వులు వెనుక ఎవరి స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే అంశంపై ఇప్పుడు పలువురు చర్చించుకోవడం జరుగుతుంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో అనేక అక్రమాలు నిజమే అని తెల్సినా సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా

. మొక్కలు నాటిన జడ్జి భవాని..



దమ్మపేట (నేటి శుభోదయ)పంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా దమ్మపేట కోర్టు జడ్జి శ్రీమతి బొమ్మతి భవాని ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో పలు రకాల మొక్కలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి చెట్లు ఎంతో అవసరమని మొక్కలు పెంచడం వల్ల మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళీమోహన్, న్యాయవాదులు మారం సతీష్ కుమార్, నల్లపు ఉదయ్ కుమార్, కాలం సంధ్యారాణి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, అరుణ రాణి, తదితరులు పాల్గొన్నారు..



# నాణ్యత తక్కువ..ధరలు ఎక్కువ

**సమస్యలకు నిలయంగా తెలంగాణ ఫిషర్స్ క్యాంటీన్. రుచులు అంతంత మాత్రమే..జేబుకు మాత్రం ధరల భారం.ప్రభుత్వ సంస్థ పేరుతో నడుస్తున్నా నిర్వహణలో ఘోర నిర్లక్ష్యం.**

హైదరాబాద్,జూన్05(నేటి శుభోదయ):ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ఫిషర్ కో--ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న తెలంగాణ ఫిషర్స్ క్యాంటీన్ ప్రస్తుతం అనేక విమర్శలకు కేంద్రబిందువుగా మారింది. నాణ్యత లేని ఆహారం,అధిక ధరలు,సమయపాలన లేకపోవడం,పరిశుభ్రత లోపించడం వంటి అనేక సమస్యలతో వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సమయపాలన పాటించరా.?..నిబంధన ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభం కావాల్సిన క్యాంటీన్ తరచూ మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల మధ్య ప్రారంభమవుతోందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.భోజనం కోసం సమయానికి వచ్చే ఉద్యోగులు,సందర్శకులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. సమయపాలనపై అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ధరలు స్టార్ హోటల్ స్థాయిలో..రుచి మాత్రం ఫుట్‌పాత్ కంటే దారుణం.క్యాంటీన్‌లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల ధరలు చూస్తే ప్రైవేట్ రెస్టారెంట్ల కంటే అధికంగా



ఉన్నాయని,సబ్సిడీ ధరలు లేకపోవడంపై వినియోగదారులు మండిపడుతున్నారు.అయితే ఆహార నాణ్యత,రుచి మాత్రం అత్యంత నిరాశాజనకంగా ఉందని అంటున్నారు.ఫుట్‌పాత్‌పై విక్రయించే ఆహార పదార్థాలు కూడా దీనికంటే మెరుగ్గా ఉంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాసిరకం పదార్థాల వినియోగమా.?..తెలంగాణ ఫిషరీస్ క్యాంటీన్ కూరల్లో అధికంగా నూనె వినియోగించడం,అన్నం సరిగా ఉడకకపోవడం,వంటకాలలో రుచి లేకపోవడం వంటి అనేక అంశాలు వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.నాసిరకం ఆహార పదార్థాలు వాడుతున్నారా. అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. సెల్ఫ్ సర్వీస్ పేరిట వినియోగదారుల ఇబ్బందులు అధిక ధరలు చెల్లించినప్పటికీ వినియోగదారులు స్వయంగా సర్వీస్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సిబ్బంది వ్యవహార శైలి,సేవల తీరు కూడా పూర్తి అసంతృప్తికరంగా ఉందని ఆరోపణలు



వినిపిస్తున్నాయి. బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమా. ప్రభుత్వ సంస్థ,సొసైటీ నిర్వహిస్తున్న క్యాంటీన్ కావడంతో అధికారులు పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఫిషరీస్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి నాణ్యత,పరిశుభ్రత,ధరలు,సేవలపై దృష్టి పెట్టాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తింటే బాధ..మళ్లీ రావాలంటే భయం..ఒక్కసారి భోజనం



చేస్తే మళ్లీ ఎందుకు వచ్చామా దేవుడా అనిపిస్తోంది.రుచి లేదు,సమయపాలన లేదు,ధరలు అధికం.అన్నం ఉడకదు,కూరల్లో నూనె ఎక్కువ.ప్రభుత్వం నిర్వహిస్తున్న క్యాంటీన్ అంటే ఇలానా.? అంటూ పలువురు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి.తెలంగాణ ఫిషర్స్ క్యాంటీన్ నిర్వహణపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి నాణ్యత ప్రమాణాలు అమలు చేయాలని,ఆహార పదార్థాలపై తనిఖీలు నిర్వహించాలని,ధరలను సమీక్షించాలని,సమయపాలనను కచ్చితంగా అమలు చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ క్యాంటీన్‌లు విమర్శల పాలవుతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## రిహాబ్ బుద్ధలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో మొక్కల నాటడం కార్యక్రమం

ఖమ్మం,జూన్ 5(నేటి శుభోదయ):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి.వి) ఆధ్వర్యంలో మొక్కల నాటడం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా భారతి ఖమ్మం సీనియర్ నాయకులు మోత్కూరు నారాయణరావు హాజరయ్యారు.అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ షేక్ ఏడుకొండలు,శ్రీరక్ష హాస్పిటల్ బృందం,రిహాబ్ బుద్ధ బృందం సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని వివరించారు.డాక్టర్ షేక్ ఏడుకొండలు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు.ప్రకృతిని కాపాడితేనే మానవ ఆరోగ్యం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథి మోత్కూరు నారాయణరావు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు,సామాజిక సేవా సంస్థలు,యువత కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మరిన్ని మొక్కలు నాటాలని సంకల్పం వ్యక్తం చేశారు.హెడ్లైన్ సూచనలు..ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీరక్ష ఆధ్వర్యంలో మొక్కల నాటడం"ఒక్కో మనిషి--ఒక్కో మొక్క"డాక్టర్ జి.వి.పిలుపుపర్యావరణ పరిరక్షణకు మొక్కలే మార్గం--డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లుశ్రీరక్ష,రిహాబ్ బుద్ధ బృందాలతో ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

















## మల్లాపూర్‌లో అక్రమ నిర్మాణం.. చర్యలు ఎక్కడ

**జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదంటున్న స్థానికులుసెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణం.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**



నేటి శుభోదయ ప్రతినిధి: నాచారం నాచారం సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఓల్డ్ మల్లాపూర్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఓల్డ్ మల్లాపూర్‌లో గాంధీ విగ్రహం సమీపంలోని ఇంటి నెంబర్ 1-159 వద్ద జరుగుతున్న నిర్మాణంపై స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణం చేపట్టడంతో పాటు రోడ్డు వైపు రైలింగ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు





సంబంధిత అధికారులకు, సర్కిల్ కార్యాలయానికి, జోనల్ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ అధికారులు కేవలం పరిశీలనలకే పరిమితమవుతున్నారని, నోటీసులు ఇచ్చినా అమలు చేయించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శిస్తున్నారు.అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులే లంచాలు తీసుకొని పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పట్టించుకోకుండా మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తున్నదని స్థానికులు పేర్కొంటున్నారు.నాచారం సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు భారీగా పెరుగుతున్నప్పటికీ వాటిపై కనీస చర్యలు కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో జోనల్ కమిషనర్ రాధికా గుప్తా పూర్తిగా విఫలమైందని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ నిర్మాణంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు అందరికీ సమానంగా అమలవ్వాలే తప్ప కొందరికి మినహాయింపులు ఇవ్వకూడదని స్థానికులు జోనల్ కమిషనర్ కు స్పష్టం చేస్తున్నారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.



## జూన్ 8న జరిగే సి ఎం సభ నిర్వహణ కోసం ఎమ్మెల్యే గాంధీ క్యాంప్‌ఆఫీసు లో సమీక్షా సమావేశం..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మియాపూర్ వెజిటేబుల్ మార్కెట్ ఆవరణలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ తరుణంలో కార్యక్రమ విధి విధానాలు, ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో చర్చించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుండి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊపు రానుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

**నూతన ఛైర్మన్‌కు సత్కారం:**

అనంతరం నూతనంగా తెలంగాణ యాదవ ఫెడరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మారబోయిన రఘునాథ్ యాదవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తదితర డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



